# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 169 (కాంప్లిమెంటరీ కాపీ) 24-4 - 2024 పేజీలు : 14

Digital Edition




## రుణమాఫీ చేస్తా..

# బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా?

**హరీశ్‌కు సీఎం రేవంత్ ప్రతి సవాల్**

**బావోజీ, సేవాలాల్ సాక్షిగా పంద్రాగస్టులోగా రుణమాఫీ**

**ప్రజల్ని మోసం చేసినందుకు కేసీఆర్‌కు కోదండం వేయాలి**

**3900 కోట్ల లోటు బడ్జెట్‌తో సీఎంగా బాధ్యతలు చేపట్టా**

**4 నెలల్లో రూ.26 వేల కోట్ల అప్పుల కిస్తీలు, మిత్తి చెల్లించా**

**వంద రోజుల్లో అయిదు గ్యారెంటీలను అమలు చేశాం**

**అన్నదమ్ములుగా ఉంటున్న మతాల మధ్య బీజేపీ చిచ్చు**

**మోదీ చేతిలో కత్తి డీకే అరుణ.. పాలమూరు అభివృద్ధిపై కక్ష**

**గడీల్ని బద్దలు కొడతానన్న ప్రవీణ్.. దొరల పంచన చేరారు**

**కొడంగల్, బిజినేపల్లి సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 23 :

రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు విసురుతున్న సవాళ్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూటిగా స్పందించారు. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేసి హామీని నిలబెట్టుకుంటానని, మీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని ప్రతి సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తనకు సవాల్ విసిరారని, అటు సూర్యుడు ఇటు పొడిచినా రుణమాఫీ చేస్తానని స్పష్టం చేశారు. లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవాలైన బావోజీ, సేవాలాల్‌ల సాక్షిగా ఆగస్టు 15లోగా అది జరుగుతుందని పునరుద్ఘాటించారు. తాను మాట ఇస్తే ఎలా ఉంటుందో హరీశ్‌రావు తన మామ కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. వివరాలు 2లో

-మళ్లీ 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్:రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్లీ 45 డిగ్రీలు దాటాయి. నల్లగొండ జిల్లా టీక్యాతండాలో అత్యధికంగా 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదైంది. ఉక్కపోత తీవ్రత కూడా పెరిగింది.




# మాడు మండుతోంది మండుతోంది

-మళ్లీ 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్:రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్లీ 45 డిగ్రీలు దాటాయి. నల్లగొండ జిల్లా టీక్యాతండాలో అత్యధికంగా 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదైంది. ఉక్కపోత తీవ్రత కూడా పెరిగింది. బుధ, గురువారాల్లో పలు చోట్ల పగటి పూట ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందనీ, పలు ప్రాంతాల్లో వడగాల్పులు వీచే ప్రమాదముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వివరాలు 2లో



# బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

కడియం శ్రీహరిది నమ్మకద్రోహం

- బీజేపీని ఎదుర్కొనే దమ్ము కేసీఆర్‌కే ఉంది : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరాలు 2లో

## రుణమాఫీ చేస్తా.. బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా?

హరీశ్‌కు సీఎం రేవంత్ ప్రతి సవాల్
బావోజీ, సేవాలాల్ సాక్షిగా పంద్రాగస్టులోగా రుణమాఫీ
ప్రజల్ని మోసం చేసినందుకు కేసీఆర్‌కు కోదండం వేయాలి
3900 కోట్ల లోటు బడ్జెట్‌తో సీఎంగా బాధ్యతలు చేపట్టా
4 నెలల్లో రూ.26 వేల కోట్ల అప్పుల కిస్తీలు, మిత్తి చెల్లించా
వంద రోజుల్లో అయిదు గ్యారెంటీలను అమలు చేశాం
అన్నదమ్ములుగా ఉంటున్న మతాల మధ్య బీజేపీ చిచ్చు
మోదీ చేతిలో కత్తి డీకే అరుణ.. పాలమూరు అభివృద్ధిపై కక్ష
గడీల్ని బద్ధలు కొడతానన్న ప్రవీణ్.. దొరల పంచన చేరారు
కొడంగల్, బిజినేపల్లి సభల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 23 :

రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు విసురుతున్న సవాళ్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూటిగా స్పందించారు. ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేసి హామీని నిలబెట్టుకుంటానని, మీరు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అని ప్రతి సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తనకు సవాల్ విసిరారని, అటు సూర్యుడు ఇటు పొడిచినా రుణమాఫీ చేస్తానని స్పష్టం చేశారు. లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవాలైన బావోజీ, సేవాలాల్‌ల సాక్షిగా ఆగస్టు 15లోగా అది జరుగుతుందని పునరుద్ఘాటించారు. తాను మాట ఇస్తే ఎలా ఉంటుందో హరీశ్‌రావు తన మామ కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తాను రుణమాఫీ చేస్తే.. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని హరీశ్‌కు సీఎం ప్రతి సవాల్ విసిరారు. మంగళవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. తాము వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలకుగాను ఐదు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, కేసీఆర్ పదేళ్లలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ విద్య, దళితులకు మూడెకరాల భూమి.. ఇలా ఏ హామీనీ కేసీఆర్ అమలు చేయలేదన్నారు. రెండుసార్లు చేసిన రుణ మాఫీ మిత్తికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. పదేళ్లు ఏ హామీ అమలు చేయని కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో కోదండం వేయాల్సిన అవసరం ఉందన్నారు. తాగుబోతు అప్పుల సంసారంలాగా రూ.3,900 కోట్ల లోటు బడ్జెట్‌ను తనకు సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు అప్పగించారని, బాధ్యతగా వ్యవహరిస్తూ నాలుగు నెలల్లో రూ. 26 వేల కోట్ల కిస్తీలు, మిత్తి చెల్లించానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతీ నెల మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి రూ.1369 కోట్లు ఆర్టీసీకి చెల్లించామని వివరించారు. రూ.500లకు సిలిండర్ పథకం కింద రాష్ట్రంలో 40 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తున్నామని, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు పథకం కింద 44 లక్షల ఇళ్లలో వెలుగులు నింపుతున్నామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయకపోతే తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 22,500 కోట్లు కేటాయించి 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని చెప్పారు.

### రైతులపై ఒత్తిడి తెస్తే కఠిన చర్యలు!

రైతుల రుణాల వసూళ్ల కోసం డీసీసీబీ తదితర బ్యాంకులు రైతులపై ఒత్తిడి తెస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఏ అధికారి ఒత్తిడి చేసినా ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న అసలు, మిత్తి నయా పైసలతో సహా చెల్లించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. రైతుల నుంచి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రూ.500 బోనస్‌గా ఇచ్చి మరీ ప్రతీ గింజను కొంటామని హామీ ఇచ్చారు. బీజేపీ పదేళ్లలో చేసిందేమీ లేక రోడ్డెక్కి గోడల మీద పోస్టర్లు వేస్తూ, మతాల మధ్య చిచ్చు పెడుతోందని ఆరోపించారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలి కానీ, రెచ్చగొట్టే విధంగా ఉండకూడదన్నారు. హిందూయిజంలోనే పరమత సహనం ఉన్నదని, పీర్ల పండుగ హిందువులే ఎక్కువ చేసుకుంటారని, రంజాన్ దావత్‌లకు పోతరని, హిందువుల పండుగలకు ముస్లింలు వస్తారని, క్రిస్మసకు క్రైస్తవుల ఇండ్లకు హిందూ ముస్లింలు వెళ్లి కేకులు తింటారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. అన్మదమ్ముల్లా కలిసి ఉన్న వారి మధ్య చిచ్చు పెడుతుంటే మోసపోవద్దని హితవు పలికారు. డీకే అరుణ మోదీ చేతిలో కత్తిగా మారి పాలమూరు కడుపులోనే పొడిచేందుకు యత్నిస్తున్నారని.. గద్వాలలో పార్టీ నిలబెట్టిన అభ్యర్థికి డిపాజిట్ తెచ్చుకోలేకపోయిన ఆమె మీద.. ముఖ్యమంత్రినైనా తనకు అసూయ ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లిలోని బావోజీని సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు.

### ఎస్సీ వర్గీకరణకు కేసీఆర్ బద్ధ శత్రువు

దొరల దురహంకారానికి కేసీఆర్ నిలువెత్తు నిదర్శనమని, ఎస్సీ వర్గీకరణకు ఆయన బద్ధశత్రువు అని రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా మంగళవారం నాగర్‌కర్నూలు జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తాను, సంపత్‌కుమార్ ఎమ్మెల్యేలుగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు.. వర్గీకరణ కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని నాడు కేసీఆర్ చెప్పారని, కానీ పదేళ్లు అధికారంలో ఉన్నా ఎందుకు ఆ పని చేయలేదని పశ్నించారు. నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై విమర్శలు గుప్పిస్తూ.. కేసీఆర్ హయాంలో దళితులకు అన్యాయం జరిగిందని ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేసిన ప్రవీణ్‌కుమార్‌కు అప్పట్లో తాము అందరం బాసటగా నిలిచామన్నారు. బహుజన సమాజం కోసం దొరల గడీలను బద్దలు కొడతానని చెప్పిన ఆయన కేసీఆర్ గూటికి ఎందుకు చేరారని ప్రశ్నించారు. నిజంగా ఆయన లక్ష్యం నెరవేర్చుకోవాలనుకుంటే కాంగ్రెస్ ప్రత్యామ్నాయ వేదికగా ఉన్నప్పటికీ ఎందుకు కేసీఆర్ పంచన చేరారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా ప్రవీణ్‌కుమార్‌ను నియమించి నిరుద్యోగులకు మేలు చేద్దామని నిర్ణయించామని, కానీ, ఆయన అందుకు సిద్ధపడకపోగా బీఆర్ఎసలో చేరడాన్ని తెలంగాణ సమాజం హర్షించడం లేదని సీఎం చెప్పారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ రోజుకు ఒక టీఎంసీకి కుదించారని, కాంగ్రెస్ ప్రభుత్వం 2 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించి వ్యవసాయ రంగంపై నిబద్ధతను చాటుకుంటుందన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎసను గెలిపిస్తే కేసీఆర్ మోదీకి దాసోహమయ్యారని.. ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే మళ్లీ ఆ పరిస్థితి పునరావృతమవుతుందని చెప్పారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణరెడ్డి, కూచకుళ్ల రాజేషరెడ్డి, మేఘారెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.



## బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

– బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
కడియం శ్రీహరిది నమ్మకద్రోహం
– బీజేపీని ఎదుర్కొనే దమ్ము కేసీఆర్‌కే ఉంది : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-కాశిబుగ్గ

రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అధ్యక్షతన ఉర్సుగుట్ట నాని గార్డెన్‌లో నిర్వహించగా, కేటీఆర్ హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో కడియం శ్రీహరికి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఉప ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవకాశం కల్పించారని, కానీ ఆయన నమ్మకద్రోహం చేసి వ్యక్తిగత లబ్ధికోసం పార్టీని వీడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలైన రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు రూ. 2500 పెన్షన్, కౌలు రైతులకు రైతుబంధు లాంటి ఎన్నో హామీలు ఇంతవరకు అమలు చేయలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేయొద్దన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తూ ప్రజల్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. రాముడు అందరికీ దేవుడేనని, ఒక్క బీజేపీ సొత్తుకాదని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 10 నుంచి 12 స్థానాలను ప్రజలు ఇస్తే రాష్ట్ర రాజకీయాలను మారుస్తామన్నారు. ఆరూరి రమేష్ రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే తన స్వార్థం కోసం పార్టీని వీడి బీజేపీలో చేరారని తెలిపారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీని ఎదుర్కొనే దమ్ము ధైర్యం కాంగ్రెస్‌కు లేదని, అది క్క బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌కు మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, తాడికొండ రాజయ్య, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మెన్ గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణారెడ్డి, దాస్యం వినరు భాస్కర్, పార్టీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## మాడు మండుతోంది

మళ్లీ 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
కొన్ని ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం

హైదరాబాద్

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మళ్లీ 45 డిగ్రీలు దాటాయి. నల్లగొండ జిల్లా టీక్యాతండాలో అత్యధికంగా 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదైంది. ఉక్కపోత తీవ్రత కూడా పెరిగింది. బుధ, గురువారాల్లో పలు చోట్ల పగటి పూట ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందనీ, పలు ప్రాంతాల్లో వడగాల్పులు వీచే ప్రమాదముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వడగాల్పులు వీచే సూచనలున్న జాబితాలో నల్లగొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలున్నాయి. వచ్చే వారం రోజుల్లో వడగాల్పుల తీవ్రత మరింత పెరిగే ప్రమాదముంది. బుధవారం నాడు అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశాలున్నాయి. మంగళవారం ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఖమ్మం, నారాయణపేట, కామారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ఒకటెండ్రు ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. జీహెచ్ఎమ్‌సీ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశముంది.

# కేసీఆర్ మోకాళ్ల యాత్ర చేసినా డిపాజిట్ రాదు



-కేసీఆర్ మోకాళ్ల యాత్ర చేసినా డిపాజిట్ రాదు%-%
లిక్కర్ కేసులో కవితకు బెయిల్ దొరకదు
-త్వరలో తండ్రీకొడుకులు కూడా జైలుకు
- రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌కు కాలం చెల్లింది
-సంస్కారహీనుడు జగదీశ్‌రెడ్డి గురించి ఇక మాట్లాడను: మీడియా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

-నల్లగొండ కలెక్టరేట్

"కేసీఆర్ బస్సు యాత్ర కాదు కదా.. మోకాళ్ల యాత్ర చేసినా భువనగిరి, నల్లగొండలో డిపాజిట్ కూడా దక్కదు.. లిక్కర్ కేసులో అరెస్టు అయిన కవితకు బెయిల్ దొరకదు. త్వరలో తండ్రీకొడుకులు కూడా జైలుకెళ్లడం ఖాయం.." అని రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌కు కాలం చెల్లిందన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 15 స్థానాలలో తామే గెలవబోతున్నామన్నారు. తనను గెలిపించిన విధంగానే అత్యధిక మెజార్టీతో రఘువీర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కేసీఆర్, మంత్రిగా ఉన్న జగదీశ్ రెడ్డి వేలకోట్లు సంపాదించారని ఆరోపించారు. సంస్కారహీనుడైన జగదీశ్‌రెడ్డి గురించి ఇక మాట్లాడి తన స్థాయిని దిగజార్చుకోనని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత నల్లగొండ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ వేగవంతం చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి తామంతా రాష్ట్ర అభివృద్ధి కోసం టీం వర్క్‌గా పని చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. బుధవారం రఘువీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. నీటి జలాల పంపకంలో జగన్, కేసీఆర్ లాలూచీ పడ్డారని విమర్శించారు. కేసీఆర్ వల్లే జిల్లాకి కరువు వచ్చిందని, మిర్యాలగూడకి కేసీఆర్ ఏ మొఖం పెట్టుకొని వస్తారని, బస్సు యత్ర చేయడానికి కేసీఆర్‌కి సిగ్గుండాలని అన్నారు. కేసీఆర్ శకం ఇక ముగిసిందన్నారు. తాను పిలిస్తే కాంగ్రెస్‌లోకి రావడానికి 25 మంది ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారన్నారు.

మతాల మధ్య చిచ్చుపెట్టి బీజేపీ రాజకీయాలు చేస్తోందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందన్నారు. నల్లగొండ, భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచులుగా కూడా పనికిరారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతల గురుంచి, జగదీశ్ రెడ్డి గురించి గుత్తా సుఖేందర్ రెడ్డి సరిగానే చెప్పారని అన్నారు. అందుకు సుఖేందర్ రెడ్డికి ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, పాశం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 26న రాష్ట్రానికి ఉపరాష్ట్రపతి రాక



-26న రాష్ట్రానికి ఉపరాష్ట్రపతి రాక...
- ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ శాంతి కుమారి

హైదరాబాద్:

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈ నెల 26న రాష్ట్రానికి రానున్నారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి బ్లూ బుక్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్త్ చేయాలని పోలీసు శాఖకు సూచించారు. పర్యటనలో వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్య శాఖను ఆదేశించారు. విద్యుత్, అగ్రిమాపక శాఖలు తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సమీక్షలో డీజీపీ రవిగుప్తా, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, గవర్నర్ కార్యదర్శి బీ వెంకటేశం, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ అలీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ దే గెలుపు



**- బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్**

**-బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కు తరలివెళ్లిన బీజేపీ మండల నాయకులు**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ దే గెలుపు అని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు.మంగళ వారం రోజున బీజేపీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి బీజేపీ జనగాం మండలం నుండి వివిధ గ్రామాల బూత్ అద్యక్షులు బీజేపీ మిత్రులు కార్యకర్తలు మరియు ఆ పై స్థాయి నాయకులు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమం లో భాగంగా జనగామ బీజేపీ మండల అధ్యక్షులు లద్దునూరి మహేశ్ యాదవ్ బీజేపీ జెండా ఊపుతు వాహనాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల ఉపాధ్యక్షులు బడుగు మార్కండేయులు,మానేగల్ల తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శులు నామాల మహేందర్ గౌడ్,బండ శ్రీనివాస్,జనగామ మండల కోశాధికారి విశ్వనాథుల రాజు,కార్యదర్శి మారపాక అనిల్, కేశవపట్నం కిరణ్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బిజ్జ రమేష్,వివిధ గ్రామాల బూత్ అద్యక్షులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "వైభవంగా హనుమత్ విజయోత్సవ వేడుకలు"

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :



జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ,శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం ఉదయం హనుమత్ విజయోత్సవ పర్వదిన శుభ సందర్భంగా దేవాలయంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారికి విశేష ఆరాధనలు నిర్వహించారు.దేవాలయ ప్రధానార్చకులు జ్యోతిష్య రత్న, శిరోమణి,మహర్షి,పురోహిత సార్వభౌమ డాక్టర్ మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో స్వామి వారికి మన్యుసూక్త,పంచసూక్త వేద మంత్రోచ్చారణలతో పంచామృత సహితంగా విశేష అభిషేకం నిర్వహించారు.అనంతరం వస్త్ర, పత్ర,పుష్ప,చందనాలంకరణ జరిపారు.భక్తుల గోత్రనామాలతో స్వామి వారికి పత్రపుష్పార్చనలు జరిపారు.భారీగా పాల్గొన్న భక్తులకు తీర్థ,ప్రసాదాలు ఆశీర్వచనం అందించారు.ఈ పూజా కార్యక్రమాలలో గౌరవాధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి,జక్కా నర్సిరెడ్డి, కందాడి యాదగిరి రెడ్డి,మల్లారెడ్డి, యెలసాని కృష్ణమూర్తి,రాంబాబు, పాశం శ్రీశైలం,ఉపేందర్ రెడ్డి,కళ్లెం నాగరాజు,ఉమాకర్ రెడ్డి,కుర్రెముల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి(సాగర్)మండలం,గర్కానెట్ తండా లో తండా వాస్తవ్యులుకుర్ర బాలు కుమార్తె వాణిక - రంగా వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు మాజీ బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు బి.వి రమణ రాజు,తాజా మాజీ సర్పంచ్ భిచ్యా నాయక్,కొత్తపల్లి పిఏసియస్ డైరెక్టర్ దేశ బాలు నాయక్, నాగెండ్ల వెంకట్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కిషోర్,మాజీ సర్పంచ్ రంగా సాయి నాయక్,యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు రవీంద్ర చారి,రంగా రమేష్,లాలు,ముని,ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ సైదా నాయక్,మరియు పోలీస్ రంగా,తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి

**ఫౌండేషన్ చైర్మన్ బి. పాండురంగారెడ్డి**



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం, గర్నెకుంట గ్రామ వాస్తవ్యులు అయినటువంటి రజిత బొంగరాల అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకుని వారిని,వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి,చింతపల్లి తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి మాజీ యంపిపి %ఉ% మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,గడ్డం సజ్జన్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి మరియు గర్నెకుంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళలో ఎటువంటి నిర్లక్ష్యం చేయొద్దు

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని వెల్ది,అశ్వారావుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం నాడు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం,తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు.అలాగే సరిపడా టార్పాలిన్లు,అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని,ఎటువంటి నిర్లక్ష్యం తగదని,ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి,సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని,మద్దతు ధర పొందాలని, ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు.ఈ కేంద్రాల పరిశీలనలో డీఆర్డీఓ మొగులప్ప, సంబంధిత సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బుసిరెడ్డిఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీళ్లు మజ్జిగ పంపిణీ కార్యక్రమం






పజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పొట్టెవానితండ గ్రామంలోని కోటమైసమ్మ తల్లి పునః ప్రతిష్టాపన మరియు నాభిశిల (బొడ్రాయి) మహోత్సవం సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీళ్ళు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండలం, పొట్టెవానితండ గ్రామంలోని కోటమైసమ్మ తల్లి పునః ప్రతిష్టాపన మరియు నాభిశిల (బొడ్రాయి) మహోత్సవం సందర్భంగా బొడ్రాయి కమిటీ కోరిక మేరకు మరియు వినోద్ అడగ్గానే బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారి ఆధ్వర్యంలో మంచినీళ్ళు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో పొట్టెవానితండ గ్రామస్తులు తదితరులు పలువురు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# గద్వాలలోఅనంతమల్టీస్పెషల్టిహాస్పిటల్,లోఉచిత మెగా వైద్య శిబిరం

**-డాక్టర్ గడేకర్ల వెంకటేష్.**

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



గద్వాలపట్టణకేంద్రంలోని నవరంగ్ థియేటర్ పక్కనసుంకులమ్మమెట్టుగద్వాలనందుఅనంతమల్టీస్పెషల్టిహాస్పిటల్,లో ఉచిత మెగా వైద్య పరీక్షలునిర్వహిస్తున్నట్లు పట్టణకేంద్రంలోనిఅనంతమల్టీస్పెషల్టిహాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ శాంతి ప్రియాంక, డాక్టర్ ఎం కృష్ణయ్యలచే ఏప్రిల్ 26. 2024 శుక్రవారం న ఆసుపత్రిఆవరణలోఉచితంగా వినికిడి పరీక్షలు చెవి, ముక్కు, గొంతుకు సంబంధించినసమస్యలకుడాక్టర్,శాంతిప్రియాంక డాక్టర్ కృష్ణయ్యలచే ఉచితవైద్యంనిర్వహించడం జరుగుతుందని డాక్టర్ గడేకర్ల వెంకటేష్ మీడియాకు తెలిపారు ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 10.00 నుండి సాయంత్రం 8.00 గంటలవరకునిర్వహించడంజరుగుతుందనఆయన తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారికి అత్యాధునికపరికరాలతో ప్రముఖ వినికిడివైద్య నిపుణులు పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. వినికి లోపం ఉన్నవారికి అందించే పరికరాలపై డిస్కౌంట్ సౌకర్యంకూడాలభిస్తుందనిఆయనతెలియజేశారు.

ఈ అవకాశాన్ని గద్వాల పట్టణ కేంద్రం తో పాటు పరిసర ప్రాంతల ప్రజలు సద్వినియోగంచేసుకోవాలనిడాక్టర్,గడేకర్లవెంకటేష్ తెలియజేశారు. పూర్తి వివరాలకు అనంత మల్టీస్పెషాలిటీహాస్పిటల్ సెల్ నెంబర్ 83283 93002, 908217 2700 సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

# బీసీ చైతన్యం కోసం బీసీ లందరూ ఉద్యమించాలి!

ప్రజా గొంతుక న్యూస్ :



మంచిర్యాల పట్టణంలో మంగళవారం. బీసీ భవన్ లో సమావేశమైనారు అనంతరం వారు మాట్లాడుతూ.బీసీ వర్గాల ప్రజల్లో చైతన్యం కోసం బీసీ బిడ్డలందరూ కృషి చేయాలని వివిధ బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలో తొమ్మిది రోజులపాటు చేపట్టబడిన బీసీ చైతన్య యాత్ర ను నిర్వహించిన నాయకులకు అభినందన సభ జరిగింది. చైతన్య యాత్రను చేపట్టిన నాయకులు వద్దేపల్లి మనోహర్, నీరటి రాజన్న, చిందం వెంకటేష్, కోమటి రాజు, ఎదులాపురం రాజులను ఈ సందర్భంగా వారు సన్మానించారు. మంచిర్యాల జిల్లా బీసీ వర్గాల్లో పూలే చైతన్యం కోసం చైతన్య యాత్ర చేపట్టిన వారు కృషి చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. దేశంలో మెజార్టీగా కొనసాగుతున్నా.. సరైన చైతన్యం లేని కారణంగానే బీసీ వర్గాల ఆకాంక్షలను పాలకులు పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. మహాత్మ పూలే, సాహు మహారాజ్, బీపీ మండల్, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ లు అందించిన ఉద్యమ స్ఫూర్తిని బీసీ బిడ్డలు పుణికిపుచ్చుకోవాలని వారు పేర్కొన్నారు. సమస్త సంపదల సృష్టికర్తలైన బీసీ వర్గాలకే సమాజంలో అగ్రస్థానం దక్కాలని వారు తెలిపారు. మనువాదాన్ని సమూలంగా తిరస్కరిస్తేనే సమాన హక్కులు దక్కుతాయని వారు పేర్కొన్నారు. బీహార్ తమిళనాడులలో వెల్లివిరిసిన బీసీ చైతన్యం కారణంగానే నేడు ఆ రాష్ట్రాలలో రాజ్యాధికారం బీసీలకు దక్కిందని వారు తెలిపారు. బీసీ బిడ్డలు ఆత్మాభిమానంతో వ్యవహరిస్తే మిగతా హక్కుల సైతం సంక్రమిస్తాయని వారు తెలిపారు. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా మరిన్ని పోరాటాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక సీనియర్ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేషం, శ్రీరామోజు కొండయ్య, చలమల అంజయ్య, చిలగాని సుదర్శన్, బుద్ధె చంద్రమౌళి, గుండేటి మధుకర్, పిట్టల రవీందర్, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట పనులను పరిశీలించినా రాష్ట్ర మంత్రి తుమ్మల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాచలం కునవరం రోడ్ లో కరకట్ట పనులను పరిశీలించినా రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య , మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బాలరాం నాయక్,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ. కలిసి అధికారులతో మాట్లాడి నాణ్యతతో నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్,విద్యార్థులుఫెయిల్, అయితేఆత్మస్థైర్యం కోల్పోవద్దు...

**డాక్టర్..ప్రేమ్ కుమార్.**

ప్రజా గొంతుక న్యూస్,

జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా



ఇంటర్ రిజల్ట్ వస్తున్న తరుణంలో ఫెయిల్ అయిన విద్యార్థులు కృంగిపోకుండా మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలని ఎటువంటి పరిస్థితిలో విపరీతమైన నిర్ణయాలుతీసుకోవద్దనీ.గొప్ప గొప్పవ్యక్తులందరు ఫెయిల్యూర్,నుండీవచ్చినవారే అని మళ్లీ మళ్లీ ప్రయత్నించడంవల్లతెలివికూడాపెరుగుతుందనీ డాక్టర్ ప్రేమ్ కుమార్ విద్యార్థులకుసూచించారు.ఎంతోమందిగొప్పవ్యక్తులు అందరు ఏదో ఒక దశ లో ఫెయిల్ ఐన వారేఅనితిరిగిప్రయత్నం చేసివిజయాలనుఅందుకున్నవారు కనుకఫెయిల్ అయినవిద్యార్థులనిరాశ చెందక మళ్లీప్రయత్నించి విజయం, ఒత్తిడికి లొను కావద్దని ఒక ప్రకటనలో డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.

# బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలి:సీపీఎం

ప్రజా గొంతుక ప్రతినిధి /షేక్ షాకీర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం/నల్లగొండ జిల్లా

మండలం లో అన్ని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుందని,ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ వీధికి రెండు బెల్ట్ షాపులు వెలసి కోడ్ ను తుంగలో తొక్కి ఇదే అదునుగా మద్యం షాప్ లు, బెల్ట్ దుఖానాలు విచ్చలవిడిగా అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, కొండేటి శ్రీను,మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు మంగళవారం నిడమనూరు ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు ఉన్నప్పటికీ గ్రామాలలో అక్రమంగా అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, గ్రామాలలో మంచినీటికైనా కొరత ఉన్నదేమో గాని, బెల్ట్ షాపుల ద్వారా మద్యం కొరత లేకుండా ఉందని, వారన్నారు.విచలవిడిగా బెల్ట్ షాపులు అధిక ధరలకు మద్య అమ్ముతున్న ఎక్సైజ్ అధికారులు మామూళ్ళ మత్తులో ఉన్నారని విచ్చలవిడి మద్య అమ్మకాలను అరికట్టి ప్రజా ఆరోగ్యాలు కాపాడాలని వారు కోరారు. వారి వెంట నాయకులు వింజమూరి పుల్లయ్య తదితరులు ఉన్నారు.



## తెలంగాణ- చత్తీస్గడ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ డిజిపి పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర డిజిపి రవిగుప్తా ఐపీఎస్ హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా చర్ల మండలం చెన్నాపురం,పూసుగుప్ప, ఉంజుపల్లిలో గల పోలీసు భద్రతా బలగాల క్యాంపులను సందర్శించారు.డీజిపి తో పాటు అడిషనల్ డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి ఐపీఎస్,గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ ఐపిఎస్, సిఆర్పిఎఫ్ సౌత్ జోన్ అడిషనల్ డీజిపి రవిదీప్ సింగ్ సాహి, సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ హైదరాబాద్ జోన్ ఐజిపి చారుసిన్హా ఐపిఎస్,ఎస్ఐబి ఐజీపి సుమతి ఐపిఎస్ లు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.క్యాంపుల సందర్శనలో భాగంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి డీజిపి పలు సూచనలు చేశారు.నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని, అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం హెలికాప్టర్ ద్వారా సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నకు చేరుకొని అక్కడ భద్రాద్రికొత్తగూడెం,ములుగు,భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు జిల్లాల ఎస్పీలతో ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.డిజిపి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా




పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

## మత్స్యకారుల సంక్షేమానికి అధికార యంత్రాంగం కట్టుబడి పనిచేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి అధికార యంత్రాంగం కృషి చేయాలని సంక్షేమ ఫలాలను అందించి బాసటగా నిలవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మత్స్యశాఖ ప్రగతిని సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును జిల్లా మత్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 732 చెరువులు,173 కుంటలు మత్స్యశాఖ సహకార సంఘాలకు 14 లక్షలకు లీజుకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా మత్స్యకారులకు వర్తింపజేసే ప్రమాద భీమా క్రింద 21 మందికి 5 లక్షల బీమా చొప్పున మొత్తంగా ఒక కోటి ఐదు లక్షలు పరిహారం అందచేయడం జరిగిందన్నారు.చెరువులు కుంటలకు లీజు ద్వారా వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖాతాలో నిర్ణీత వ్యవధిలో జమ చేయాలన్నారు.అదేవిధంగా మత్స్యకారుల కుటుంబాల భద్రతకు ప్రభుత్వం కల్పించిన బీమా సౌకర్యం పై గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు.విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కుటుంబాలకు అందజేసే ఐదు లక్షల ప్రమాద బీమా నిర్ణీత వ్యవధిలో అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగులు,ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్



పూర్ణచందర్,ఫీల్డ్ మెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అరూరి రమేష్ గెలుపు కాంక్షిస్తూ హనుమాన్ మందిరం లో ప్రత్యేక పూజలు

తొర్రూర్ ఏప్రిల్ 23(ప్రజా గొంతుక )

హనుమాన్ జయంతి సందర్భంగా తొర్రూరు పట్టణంలో పాటిమీద హనుమాన్ మందిరం వద్ద బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి నాంది అని తెలిపారు.బీజేపి అభ్యర్థి అరూరి రమేష్ ని గెలిపిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ అభివృద్ధి కి అత్యధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసే సదవకాశం ఉంటుంది అని తెలిపారు.గుంటూర్ కోడలు కావ్య నజిరుద్దీన్ కావాలో

,స్థానికుడు ఓరుగల్లు ముద్దు బిడ్డ అరూరి రమేష్ కావాలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ధేశం మొత్తం బీజేపీ హవా -మోడీ హవా కొనసాగుతోంది అని,ఈసారి ఖచ్చితంగా 400పైగా సీట్లు గెలిచి మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అరూరి గెలుపు కోసం బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.



ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్,జిల్లా, మండల నాయకులు గడల శేఖర్,గట్ల భరత్,చలువాది సత్యనారాయణ,రాయపురం రాజకుమార్,కాగు నవీన్, జలగం రవి,గంధం రాజు, విజయ్ కుమార్,శ్రీనివాస్ చారి, కుమ్మరికుంట్ల శివ శ్రీనాథ్,శ్రీనివాస్,హరీష్, శివసాయి,సిద్ధు,మనోజ్, శోభన్,సాయి వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పధకం నిధులు మంజూరు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

చర్ల మండలం కొయ్యూరు పంచాయతీలోని రేగుంట గ్రామం లో యం.పి.యు.పి.యస్, రేగుంట పాఠశాలకు అమ్మ ఆదర్శ పధకం ద్వారా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పాఠశాలలో చిన్న, చిన్న మరమ్మత్తుల కొరకు,తరగతి గదులు,ఎలక్ట్రీసిటీ,పాయకానా, నీటిని నిలువ చేసేందుకు, నీటి సరఫరా కొరకు చిన్న చిన్న పనులు నిమిత్తం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రాంబాబు తెలిపారు.ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరం నుండి ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగుతున్నానని, పాఠశాల అభివృద్ధి కొరకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు అవడం ఇదే మొదటిసారి కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన గ్రామంలోని పాఠశాలను ఆదర్శ పాఠశాలగా నిలపాలని, పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడం వలన కొంతమంది ఆకతాయి పిల్లలు రాత్రి వేళలో పాఠశాల ఆవరణ పాడు చేస్తున్నారని, మీ పిల్లల భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని, కొయ్యూరు పాఠశాలలో చదువుకున్న పిల్లలు చాలామంది ప్రభుత్వ ఉద్యోగాలు



చేస్తున్నారని అలాంటి పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని తెలిపారు. పాఠశాల పనులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ యస్. వెంకటలక్ష్మి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కె. రాంబాబు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్.నగర్..లో.ప్రమాదకరంగా.డ్రైనేజీ కాలువ

ప్రజా గొంతుక న్యూస్ :



మంచిర్యాల జిల్లా క్యతనపల్లి మున్సిపాలిటీలోని ఆర్ఆర్ నగర్ రోడ్ నెంబర్ 2 లో డ్రైనేజీ కట్టి సేఫ్టీ లేకుండా సిమెంట్ రోడ్డు వేసి సైడ్ లోకి మురము కూడా పోయకుండా. వదిలేయడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ముఖ్యంగా రాత్రి వేళల్లో అటుగా వెళ్లే పశు వులు రోడ్డుకి ఇరువైపులా ఉండటం వల్ల బైకులకి కారులకి యాక్సిడెంట్లు జరుగుతున్నాయని కాలనీవాసులు సురేందర్ గౌడ్ పేర్కొన్నారు మున్సిపల్ అధికారులు వార్డు క్లౌన్సిలర్ వెంటనే స్పందించి.మరమ్మతులు చేయాలని కాలనీవాసులు కోరుతూ

## మోటివేషనల్ స్పీకర్ గా అర్హతపత్రాన్నిసాధించిన ఇటిక్యాలభౌతికరసాయనశాస్త్రఉపాధ్యాయుడు.



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

తెలంగాణసాంఘికసంక్షేమ గురుకుల పాఠశాల గద్వాలజిల్లాఇటిక్యాలలోభౌతిక,రసాయనశాస్త్రఉపాధ్యాయుడుగాపనిచేస్తున్నవి.శ్రీనివాస్ ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోమోటివేషనల్ స్పీకర్ గా శిక్షణ పొంది అర్హతపత్రానిసాధించారు. ఈసందర్భంగావి.శ్రీనివాస్,మాట్లాడుతూభవిష్యత్,లోవిద్యార్థులనుమ రియుయూత్,నిసన్మార్గంలోనడిచేవిధంగామోటివేషన్ చేయడం తన లక్ష్యమనితెలియజేశాడు.నల్గొండజిల్లాసీనియర్,సివిల్,జడ్జితేజోకార్తీక్,ఇంపాక్ట్,ఫౌండేషన్,ఎగ్జిక్యాటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్,చేతులమీదుగాసర్టిఫికెటఅందుకున్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా

బి.ఆర్.యస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి నామినేషన్ సందర్భంగా.శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీందర్ కుమార్ నాయక్,కంచర్ల భూపాల్ రెడ్డి,నల్లమోతు భాస్కర్ రావు,నల్లగొండ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి తిప్పన విజయ సింహ రెడ్డి,మహిళ నాయకురాలు మాలే శరణ్య రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అనుముల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల నల్లగొండ జిల్లా అనుముల మండలం



అనుముల ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి హాజరై సెక్టోరియల్ ఆఫీసర్ వీరయ్య మాట్లాడుతూ, విద్యార్థులందరూ వేసవి సెలవులు చక్కగా వినియోగించుకుని ఇంటి వద్ద ఉండి ఎండకు తిరగకుండా విద్య బుద్ధులు నేర్చుకోవాలని, పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులకు కృషి చేయాలని కోరారు. పాఠశాల చక్కగా నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రుడు నాయక్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాగలక్ష్మి , విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లోక్యానాథ్, వెంకటేశ్వర్లును నిర్మల,మధుసూదన్, రజిత,సౌజన్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ విజయవంతం చేద్దాం



**-డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నేడు జరగబోయే కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలని డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల అధ్యక్షులు ఆంజనేయులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా మండలానికి ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఇద్దరు కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారు. కాబట్టి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సాయంత్రం 5.30 గంటలకు కుల్కచర్ల పెద్ద గేటుకు చేరుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,మండల నాయకులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసి లు, పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కనకం మొగలయ్య,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,జిల్లా యూత్ నాయకులు కుమ్మరి స్వామి,స్థానిక ఎంపీటీసీ ఆనందం, రామ్ రెడ్డి, రజక సంఘం జిల్లా కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,బిసి సెల్ గ్రామ అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,ఊరడి వెంకటయ్య, నాగని ఎల్లన్న,వెంకటయ్య,వెంకటేష్,షార్పొద్దీన్,భరత్ రెడ్డి,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి పట్టణంలో బి ఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఇంటింటా ప్రచారం





**.పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ప్రచారం**

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో మంగళవారం బి ఆర్ ఎస్ పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో కలిసి ఉదయం హనుమాన్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని పాల చెట్టు ఏరియాలో శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు హనుమాన్ భక్తుకు కలిసి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని భక్తులను కోరినారు తరువాత పాత బస్టాండ్ ఏరియాలో ఇంటింటా.ప్రచారం ఓట్లను అక్కడి నుండి. కేకే 5 మైన్స్ పైన ప్రచారం నిర్వహించి కార్మికులను ఒక్కొక్కరిని పలకరించుకుంటూ ప్రచారం నిర్వహించినారు కార్మికులతో మాట్లాడుతూ సింగరేణి వ్యవస్థని కార్మికులనీ.టిఆర్ఎస్ ప్రభుత్వం కడుపులో దాచుకున్నది అన్నారు. కారుణ్య నియామకాలు సృష్టించి వారి పిల్లలకి జాబు వచ్చేలాగా తోడ్పడిందని టిఆర్ఎస్ ప్రభుత్వమని పేర్కొన్నారు సింగరేణి ప్రైవేటుపరం కాకుండా ఉండాలంటే పార్లమెంటులో టిఆర్ఎస్ పార్లమెంటు సభ్యులు ఎంతో అవసరమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టి జి బి కే ఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి టీబీజీకేఎస్ నాయకులు కార్యకర్తలు సింగరేణి కార్మికులు పాల్గొన్నారు

## దుర్మార్గ పాలనపై సమరం.




**వంశీ చందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్నీ గెలిపించుకుందాం.**

**కార్యకర్తలతో కలిసి శంకారం ఊదిన శంకరుడు.!లి**

**ఎన్నికల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి.**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

షాద్ నగర్:హనుమాన్ జయంతి రోజున ఎన్నికల కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా శుభదినం అని అన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఉదయం ఉమ్మడి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి సంబందించిన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలుగు ప్రజల ఆరాధ్య దైవం హనుమాన్ జయంతి సందర్భంగా మా అభ్యర్థి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రాముడు అందరివాడు అలాగే ఆయన భక్తుడు వీరహనుమాన్ ప్రతి ఒక్కరికి ఆరాధ్య దైవం అని తెలిపారు.రాముడు ఏ ఒక్కరికో సొంతం కాదని అన్నారు. కొందరు రాముడి పేరు చెప్పుకుని రాజకీయాలు చేయడం సరికాదని సూచించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంతో పాటు మండలాల కాంగ్రెస్ నాయకులు,బాద్యులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా ప్రథమిక పాఠశాలలో వార్షికోత్సవ ఉత్సవాలు















**ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామ పరిధిలోని సందని గడ్డ ప్రథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు.

ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ మా పాఠశాల ఏర్పాటు ఐనప్పటినుంచి ఎంతో మంది విద్యార్థులకు విద్యాభ్యాసం చేయించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, నృత్య ప్రదర్శనలు వారిలో ఉన్న నైపుణ్యం వెలికి తీయడమే పాఠశాల ప్రదర్శన అని కొనియాడారు. ముఖ్యంగా గ్రామ ప్రజలకు సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానం అందించలేక పోవుచున్నాను. ఇదే మా పాఠశాల యొక్క ఆహ్వానంగా భావించి మా పాఠశాలకు విచ్చేసి మా విద్యార్థుల ప్రదర్శన తిలకించి ఆశీర్వదించి మా ఆతిథ్యం స్వీకరించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల అధ్యాపకులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, గ్రామస్తులు స్థానిక నాయకులు,వివిధ సంఘాల నాయకులు,శివాజీ యూత్ సభ్యులు,అంబేద్కర్ యువజన యువశక్తి సంఘం సభ్యులు,పాఠశాల చిన్నారి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యానికి మద్దతు ధర

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ (ఏప్రిల్ 23):**

రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని,ఎలాంటి ఆందోళన చెందరాదని రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు పాలకుర్తి,దేవరుప్పుల మండలాల లోని గ్రామాలలో అదనపు కలెక్టర్ పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించారు.దేవరుప్పుల

మండలంలోని దేవరుప్పుల,కామారెడ్డిగూడెం,పాలకుర్తి మండలం లోని విస్నూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఐకేపీ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం,తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు.అలాగే టార్పాలిన్లు,అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని,ఎటువంటి నిర్లక్ష్యం తగదని,ఓ.పి.ఎం.ఎస్. లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించుకొని,మద్దతు



ధర పొందాలని,ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.అలాగే జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి,వ్యవసాయ శాఖ అధికారి దేవరుప్పుల మండలం లోని సీతారామ పురం,కడవెండి, కొత్తవాడ,దర్మాపురం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని రోజా రాణి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సంక్షేమపథకాలను ఇంటింటికి తీసుకెళ్లండి





**పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని కోరుకుంటున్నారు**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**పదేళ్లలో తెలంగాణ అభివృద్ధికి రూ 9.5 లక్షల కోట్ల నిధులు కేటాయించిన మోడీ సర్కార్**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదిఅందే బాబయ్య**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్ర మండల అధ్యక్షులు కొమరబండ శ్రీశైలం అధ్యక్షతన ఏర్పాటు చేసిన బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య హాజరయ్యారు .వారితో పాటు మచ్చ సుధాకర్, ఈసరి సత్యనారాయణ, బోయ కురుమయ్య , బలవంత్ రెడ్డి, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి , బోయ శంకర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...

గత పది సంవత్సరాల మోడీ పాలనలో పేదల కోసం, రైతుల కోసం ,అణగారిన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని అన్నారు .

అయోధ్యలో రామ మందిరం ,370 ఆర్టికల్ రద్దు, చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్, ఇలా ఎన్నో దశబ్దాల భారతీయుల కలలను సాకారం చేసారని అదేవిధంగా త్రిపుల్ తలాక్ రద్దు చేసి మైనారిటీ మహిళలకు మోడీ అండగా నిలిచారని అన్నారు.

2047 నాటికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తయిన అమృత కాలంలో అభివృద్ధి చెందిన భారత్ కోసం, వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుందని అన్నారు.

ఇలాంటి అనేక విషయాలపై ప్రజల్లోకి వెళ్లాలని ,మోడీ పదేళ్ళ సుపరిపాలనను ప్రజల్లో చర్చ చేయాలనీ అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని కోరుకుంటున్నారని ,400 స్థానాలతో మోడీ మరోసారి ప్రధాన మంత్రి కావడం ఖాయమని ,అందులో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ డీకే అరుణని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు .

ఈ సందర్భంగా అందే బాబయ్య గారు మాట్లాడుతూ...

గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రూ 9.5 లక్షల కోట్ల నిధులను కేటాయించారని అన్నారు. రాబోయే ఎన్నికలు దేశానికి సబంధించినవని మళ్ళీ కాంగ్రెస్ ను నమ్మి ఓటేస్తే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేది లేదు, తెలంగాణను అభివృద్ధి చేసేది లేదని అన్నారు .దేశాభివృద్ధి ,తెలంగాణ అభివృద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య గౌడ్ ,శివా రెడ్డి ,కారుకొండ సుధాకర్ , ప్రభులింగం , యువమోర్చ యాదయ్య , సందీప్ యాదవ్ , సుబ్రహ్మణ్యం ,రవి నాయక్, మరియు బూత్ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

ఇందులో భాగంగా సోమారంపాడు, అయ్యవారిపల్లి ,పాత ఆగిర్యాల, కొత్త ఆగిర్యాల,కొందుర్గు గ్రామాలకు చెందిన యువకులు భారీగా బీజేపీలో చేరడం జరిగింది .ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య కండువాతో వారిని పార్టీ లోకి స్వాగతించారు.

# ఖమ్మం ఎంపీ బరిలో స్వతంత్య్ర అభ్యర్దిగా మహమ్మద్ రసూల్

**-ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు**

**రాజకీయాలలో అవకాశాలు ఉండాలి**

**-అవకాశం ఇస్తే ఖమ్మం జిల్లా రూపు రేఖలు మారుస్తా**

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం జిల్లా ప్రతినిధి

ఖమ్మం ఎంపీ అభ్యర్దిగా బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన రైతు బిడ్డ గ్రామీణ వైద్యుడు షేక్ మహమ్మద్ రసూల్ ఖమ్మం పార్లమెంట్ బరిలో దిగుతున్నారు.గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గ్రామీణ వైద్యునిగా సేవలందిస్తున్నారు.ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని అగ్రవర్ణాల వారికి బడా కాంట్రాక్టర్లు వ్యాపారవేత్తలకే ప్రాధాన్యత ఇస్తూ టిక్కెట్లు కేటాయిస్తున్న నేపధ్యంలో ప్రజల సమస్యలు తెలిసిన వాడిగా సామాన్యులు సైతం పార్లమెంట్ కి వెళ్ళేందుకు అవకాశాలు ఉండాలని ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి బరిలో దిగుతున్నానని తెలిపారు.తనకు ఖమ్మం ఎంపీ గా అవకాశం ఇస్తే పేద మధ్యతరగతి వర్గాలకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఖమ్మంలో యూనివర్సిటీ మరియు నాణ్యమైన విధ్యను అంధించే విదంగా నవోదయ కేంద్రీయ విధ్యాలయాలు తరహాలో ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ విధ్యా సంస్థ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.సామాన్యుడు సైతం పార్లమెంట్ లో ప్రజల తరపునా గళం విప్పాలని ఆ అవకాశం కోసం ఖమ్మం ఎంపి బరిలో పోటీ చేస్తున్నానని మీడీయాతో తెలిపారు.దేశ వ్యాప్తంగా మైనార్టీలకు రాజకీయాలలో సరైన ప్రాతినిధ్యం కల్పించటం లేదని ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ముస్లీం మరియు క్రిస్టియన్ మైనార్టీలు తనకు అండగా ఉంటారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజల ఓటర్ల తరపునా నాకు మద్ధతు ఉంటుందని అశాభావం వ్యక్తం చేశారు.



# తెలంగాణకు పట్టిన దరిద్రమే కాంగ్రెస్ పార్టీ

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**60 సం. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చెప్పాలి**

**గత పది సంవత్సరాలలో 1,60,000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ సొంతం**

**ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి తర్వాత ఎన్నికల గురించి మాట్లాడండి**

**బిఆర్ఎస్ పార్టీ షాద్ నగర్,ఫరూక్ నగర్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం**

**పాల్గొన్న మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరపున పోటీ చేస్తున్న టిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ప్రచారం మొదలుపెట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరూక్ నగర్ మరియు షాద్ నగర్ పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణకు పట్టిన దరిద్రమే కాంగ్రెస్ పార్టీ అని 60 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చెప్పాలని అన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎన్ని హామీలు ఇచ్చారో చెప్పాలి అధికారంలోకి వచ్చి 100 రోజులు గడుస్తున్నా ఏ ఒక్క హామీని కూడా సరిగ్గా ప్రజలకు అందించలేదని అన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పాత హామీలనే చెబుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అరవై ఏళ్లలో చేయలేని అభివృద్ధిని కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసి చూపించిందని ఈ పది సంవత్సరాలలో అనేక ప్రాజెక్టులు కట్టి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీరందించిన ఘనత కేసిఆర్ కె దక్కుతుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారాన్ని కట్టబెట్టారు. ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాత ఎన్నికల్లో పాల్గొనాలని పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు కోతలు మొదలయ్యాయని ఇదే సమస్య 2014 ముందు ఉండేదని అన్నారు. గత పదిహేళ్లు నుంచి ఒక్కసారైనా కరెంటు కోతలు ఉన్నాయా అని అన్నారు 24 గంటల కరెంటు ఇస్తూ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఈ పది సంవత్సరాలలో 1,60,000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని అన్నారు. చివరగా మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా స్థానికుడైన మన్నె శ్రీనివాస్ రెడ్డినే మరోసారి ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి, రాజా వరప్రసాద్, ఈట గణేష్ ముదిరాజ్ మరియు ఫరూక్ నగర్, షాద్ నగర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊరురా ఘనంగా అంజన్న జయంతి వేడుకలు

**-శ్రీ రాముడు ఆంజనేయ స్వామిని ప్రత్యేకంగా సత్కరించిన అపూర్వమైన రోజు చైత్ర పౌర్ణమి**

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 23



ఊరురా వాడవాడల్లో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లేని ఊరు అంటూ ఉండదు. అన్ని దేవాలయాల్లోనూ శ్రీ ఆంజనేయ స్వామిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని పట్టణంలోని అన్ని వీధుల్లోనూ గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులు అంజనం దర్శించుకున్నారు. అనాధిగా పురాతనమైన తమ్మి చెరువు కట్ట, పెంజేరుకట్ట, రావుల చెరువు కట్ట, వాగు గడ్డ, అలాగే బోయినపేట గ్రామంలో గల అతి పురాతనమైన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయాల్లో భక్తుడు పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం అన్ని దేవాలయాలను అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవం అంటారు. పరాశర సంహితను అనుసరించి హనుమంతుడు అవతరించింది వైశాఖ బహుళ దశమి నాడు అని పరాశర మహర్షి చెప్పారు. శ్రీ రాముడు సీతామాతతో కలిసి అయోధ్యను చేరుకున్నాక, లంకలో రావణునిపై విజయానికి కారణం హనుమయేనని రాముడు ప్రకటించి, చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవంగా నిర్ణయించారు. అదేగాక ఇంకో కథనం కూడా ఉంది. చైత్రపూర్ణిమ నాడు ఆంజనేయస్వామి అసురసంహారం చేయడం మూలంగా దీన్ని ఘనంగా, హనుమాన్ విజయోత్సవంగా జరుపుతారు. ఈ చైత్ర పూర్ణిమ నుంచి వైశాఖ బహుళ దశమి వరకు 40 రోజుల పాటు హనుమాన్ మండల దీక్షను భక్తులు చేపడతారు. కఠిన బ్రహ్మచర్యం మొదలైన నియమాలు పెట్టుకుని, నిత్యం ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తారు. అంత కఠిన నియమాలు పాటించకున్నా, మనం కూడా నిష్ఠగా ఈ మండలం రోజులు నిష్ఠగా ఒక్కసారి లేదా 5 సార్లు చాలీసా పారాయణ చేసుకోవాలి. కలియుగంలో ప్రతి మానవునికి ఇది అత్యవసరం. ఎందుకంటే హిందూ సమాజంలో జాడ్యం, బద్ధకం, నిర్లిప్తత, తమస్సు మొదలైన గుణాలు పెరిగిపోతున్నాయి. అవన్నీ వదలాలంటే, తప్పకుండా ఆంజనేయ స్వామి వారిని వేడుకోవాలి. అప్పుడే హిందువుల్లో చైతన్యం ఉట్టిపడుతుంది, జడత్వం నశిస్తుంది. కనుక సనాతన ధర్మ పునర్ వైభవం, భారతదేశ సంరక్షణ, ప్రపంచ శాంతి అనేవి సంకల్పాలుగా చేసుకుని, మనం కూడా ఈ 40 రోజుల పాటు ఇంట్లోనే హనుమాన్ చాలీసా పారాయణ చేసుకోవడం ఎంతో శ్రేయస్కారం. మన కోసం చేసిన పూజ కంటే, పదిమంది మేలు కోరి చేసేది మరింత ఫలితం ఇవ్వడమే కాదు మనకు శీఘ్ర ఫలాన్ని, రక్షణను, కామ్యసిద్ధిని, కార్యసిద్ధిని లభింప చేస్తుంది. అందరం భక్తితో " జై శ్రీరామ్ జై హనుమాన్ " అని వ్రాసి స్వామి వారి అనుగ్రహం పొందాలి. ఎంత ఆర్తితో స్మరిస్తే అంత త్వరగా అనుగ్రహిస్తాడు ఆ భగవంతుడు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

**-రాంరెడ్డి పల్లి గ్రామంలో బారాస పార్టీ ఖాళీ**

**-డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మండల అధ్యక్షులు ఆంజనేయులు**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా పాలన హయాంలోనె బడుగు బలహీన వర్గాలకు తగిన న్యాయం జరుగుతుందని డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల అధ్యక్షులు ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, నర్సింలు యాదవ్ అడ్వకేట్,లక్ష్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరినారు.వారిలో రాంరెడ్డి పల్లి బారాస నాయకులు కటికల ఈశ్వరయ్య మాజీ వార్డ్ నెంబర్ మరియు కుమ్మరి నర్సింలు,జంగం భూషణయ్య,కుమ్మరి మల్లేష్, కుమ్మరి మొగులయ్య,మరియు వీరితోపాటు 20 మంది టిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో మన ప్రియతమ నాయకులు పరిగి ముద్దుబిడ్డ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు ఉన్నారు.



**స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇందిరానగర్ చాగల్లు లలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జడ్పీ సీఈవో అనిల్ కుమార్ లతో కలిసి పర్యవేక్షించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

## గ్రామస్తుల సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి



రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ చైర్మన్ కాశివేణి రాజేందర్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ , ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో ఇప్పటివరకు రాయికల్ మండలం చుట్టుపక్కల గ్రామాల నిరుపేద విద్యార్థులకు

విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ ద్వారా 280 మంది విద్యార్థులకు సీట్లు వచ్చాయని అన్నారు.విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని రానున్న రోజుల్లో ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ చైర్మన్ కాశ వేణి రాజేందర్ , మాజీ సర్పంచ్ ముద్దసాని రాజమౌళి,మార రాజిరెడ్డి , న్యాయవాది మదం మల్లేష్,బట్టు రంజిత్, ముద్దసాని రాజు, ఆంజనేయులు, వినోద్,అంజి, అనీల్,మహేష్,అంజి,మహేష్,నితిన్ తదితరులు పాల్గొన్నారు

## 'కవితకు బెయిల్ దొరకదు.. కేసీఆర్ మోకాళ్ల యాత్ర చేసినా ఉపయోగం ఉండదు'

**కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**



ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కవితకు బెయిల్ దొరకదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పైగా త్వరలో తండ్రి కేసీఆర్, కొడుకు కేటీఆర్ కూడా జైలుకు వెళ్లడం ఖాయమని వెల్లడించారు. కేసీఆర్ మోకాళ్లతో యాత్ర చేసినా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్లు రావని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఘోర పరాజయం తప్పదన్నారు. ఆ ఆవేదనతోనే పదే పదే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటున్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు కాలం చెల్లిందని వెల్లడించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుందని తెలిపారు. బీజేపీకి మూడు సీట్లు వస్తాయని, బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని గొంతెత్తి చెప్పారు. మంగళవారం బిజినపల్లి లో నిర్వహించిన సీఎం బహిరంగ సభ విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉపాధి కూలీ అక్కపాక లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలి

**ప్రజా సంఘాల డిమాండ్**

**ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 23**



పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి ఈరోజు ఉపాధి హామీ పని ప్రదేశంలో వడదెబ్బతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు సంఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ టెంట్ వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని అనేకమార్లు అధికారులను విన్నవించినా కూడా పని ప్రదేశాల్లో టెంటు, నీటి సౌకర్యం, అలాగే ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఏర్పాటు చేయకుండా ఉపాధి హామీ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించారని అన్నారు. అప్పుడే సంఘటన స్థలానికి చేరుకున్న ఉపాధి హామీ పీడీ గారితో పని ప్రదేశంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వివరించారు. చనిపోయిన అక్కపాక లక్ష్మి కుటుంబానికి 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం నుండి అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉపాధి హామీ పథకం నుండి వచ్చే సహాయాన్ని వారం రోజుల్లోనే అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోరంకల సురేష్ పాల్గొన్నారు.

## వీర్లగడ్డ తండ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్లగొండ జిల్లా అనుముల మండలం సీతారామ స్వామి గుడికమిటీ చైర్మన్ గా జటవత్ మోహన్ కుమార్ నాయక్ గారికి ఏకగ్రీవంగా వెన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ గుడి చైర్మన్ రమావత్ నాగేందర్ నాయక్ రమావతి అమర్ సింగ్ నాయక్ చక్రియ నాయక్ కంచర్ల సోమిరెడ్డి గారు చంద్రమౌళి జటావత్ రమేష్ మాజీ సర్పంచి దీపావత్ బాలునాయక్ దీపావత్ లచ్చు నాయక్ జటావత్ మంగ నాయక్ రమావత్ శంకర్ నాయక్ ఆంగోత్ రాములు నాయక్ రామావత్ భీమా నాయక్ ఆంకోర్ శ్రీరాములు నాయక్ ఏఎస్ఐ నాగేశ్వరావు బ్యాంక్ మేనేజర్ రాజబాబు గారు టీచర్ గ్రామ ప్రజలు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో బిజెపి బోని కొట్టుడే...!



-బచ్చన్నపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంల కేంద్రం నుండి భారీ వాహనాలలో బిజెపి నాయకులు బూర నర్సయ్య గౌడ్,నామినేషన్ కార్యక్రమానికి వెళ్లారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం, జయ శంకర్,రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్,బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తో కలిసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ వేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు మరియు డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి, బీజాడి బీరప్ప,బచ్చన్నపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి లు మాట్లాడుతూ, దేశంలో బిజెపి పాలన ప్రజలకు అవసరమని, మూడవసారి ప్రధాని బాధ్యతలు మోడీ చేపడుతారని, ప్రజలకు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గత బిజెపి ప్రభుత్వాన్నిదని, ప్రతి గ్రామంలో రైతు వేదికలు, స్మశాన వాటికలు, నర్సరీలు, పేదలకు ఉచిత బియ్యం, రైతులకు పిఎం కిసాన్, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని, దేశ రక్షణ బిజెపి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, పిఎసిఎస్సి, మాజీ వైస్ చైర్మన్ బేజాడి సిద్ధులు, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, యువ నాయకులు గీసా సందీప్, మండల సీనియర్ నాయకులు పెండెం నాగేష్, దొంతుల చంద్రమౌళి, సీతారాములు తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ కు గెలుపునకు కృషి చేయాలి



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

బీఆర్ఎస్ బీజేపీ పార్టీ లకు బుద్ధి చెప్పాలనీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీనుబాబు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 23

మహాముత్తారం మండలం ఎన్నికల ప్రచారంలో దుద్దిల్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ గ్యారంటీలను ప్రకటించందన్నారు అందులో రైతులకు, యువకులకు నిరుద్యోగులకు కార్మికులకు మహిళలకు పెద్దపీట వేసిందన్నారు

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు ఎంపీ అభ్యర్థి వంశి కృష్ణా మాట్లాడుతూ శ్రీ పాద రావు గారి జీవితం స్ఫూర్తిదాయకం స్వర్గీయ శ్రీపాద రావు మరియు కాక వెంకటస్వామి చాలా మంచి స్నేహితులు అని అన్నారు మీ అందరి ఆశీర్వాదంతో నన్ను గెలిపించాలని ప్రజలని కోరిన ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణాతనకు ఒక్క అవకాశమిస్తే యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారుఈ కార్ర్యమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## వలిగొండలో పోలీసులు.ఫ్లాగ్ మార్చ్ .




ప్రజా గొంతుక ఏప్రిల్ 23 వలిగొండ యాదాద్రి భువనగిరి జిల్లా

వలిగొండలో చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు వలిగొండ ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో మండలంలోని దాసిరెడ్డిగూడెం నుండి. వలిగొండ అంబేద్కర్ విగ్రహం వరకు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా పోలీసులు పకడ్బందిచర్యలు చేపతున్నారు ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సురక్షితంగా హుజరిగేందుకు ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్లాగు నిర్వహించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక ప్రతినిధి /షేక్ షాకీర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంతిరుమలగిరి(సాగర్) మండలం,ఎల్లపురం తండాలోతండా వాస్తవ్యులుకొర్ర నరేష్ – అంజలి వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటుపెద్దవూర యం.పి.పి చెన్ను అనురాధ సుందర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ కొర్ర బిచ్చా నాయక్,మాజీ యం.పి.టి.సి దేవు నాయక్,లాలు నాయక్,శార్మన్ నాయక్, మంజి నాయక్,రాజు,రఘు,సలీంపాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతలతో అగ్నిగుండగా మారిన తెలంగాణ రాష్ట్రం

తాగునీటి కోసం అల్లాడుతున్న ప్రజలు

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే నేటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకలు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి






తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత వల్ల రాష్ట్రం అగ్నిగుండంగా మారింది. పట్టణాల్లో, గ్రామాల్లో తాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోజురోజుకు ఎండల తీవ్రత పెరగడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా సమస్య తీవ్ర పెరుగకముందే ప్రభుత్వము వెంటనే స్పందించి తాగునీటికి

ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అప్పుడే మొదలైన నీటి కష్టాలు

పడిపోతున్న భూగర్భ జలమట్టాలు

గ్రామాలు,తండాల్లో తాగునీటి తిప్పలతో ఇబ్బందులకు గురి అవుతున్నారు.నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించే పనిలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు

వేసవికి ముందే జిల్లాలో తాగునీటి సమస్య తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలి.భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గుముఖం పట్టడం.. నీటి వనరులు వట్టిపోతుండటంతో గ్రామాలు,గిరిజన తండాల్లో తాగునీటి కొరత ఏర్పడుతోంది. దీనికితోడు గ్రామాల్లోని చేతి

పంపులు పనిచేయకపోవటం, మరమ్మతులకు సైతం

నోచుకోకపోవటంతో నీటి సమస్యకు దారితీస్తోంది.ప్రజలు తాగునీటి కోసం వ్యవసాయ బోరుబావులను ఆశ్రయిస్తున్నారు.తాగునీటి పనులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.అసలే ఎండాకాలం ఆపైన ఉడకపోతా ఇంకేముంది మన శరీరాల్లో ఏమాత్రం మీరు శాతం తగ్గిన వెంటనే వ్యక్తిలో నీరసం అలసట వస్తుంది.ఎండ తాపానికి ఇంతటి ఆరోగ్యవంతుడైన సరే అతను ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

చూపిస్తుంది ఎండలో ఎక్కువసేపు ఉండటం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలు వస్తాయి. అందుకే ఎండాకాలంలో ఎక్కువ శాతం ఎంత వీలైతే అంత ఎక్కువ నీరు త్రాగడం మంచిది. వాతావరణంలో ఒక్కసారిగా అధిక చలి నుండి వాతావరణంలో అధిక ఎండ తీవ్రత వేడిమి వెరిగిపోతుంది. ఈ కారణంగానే కొంతమేర అనారోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి దీనికి కారణం వేడిమి వేడి గాళ్లవల్ల ఎవరి ఆరోగ్యకరమైన అనారోగ్యానికి గురి కావాల్సిందే. ఎండాకాలంలో మనల్ని వేధించే కఠినమైన సమస్యలు ఎప్పుడూ ఉంటాయి.మీరు ఎండ బారిన పడకుండా మీ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపకుండా ఉండాలంటే నీటిని ఎక్కువగా త్రాగాలి.కొన్ని సందర్భాలలో వడదెబ్బకు మరణించడం కూడా జరుగుతుంది.గుండె సంబంధిత సమస్యలు కూడా ఎండాకాలంలో వచ్చే అవకాశం ఉంది.ఉబకాయం ఉన్నవాళ్లు ఐ బీపీ సమస్య ఉన్నవాళ్లు వృద్ధులు సామాన్యులు యువతీ,యువకులు ముఖ్యంగా ఎండలో పనిచేసే కార్మికులు ఎండ వల్ల వచ్చే సాధారణ సమస్యలు వేడి వల్ల శరీరంలో చెమట పొక్కులు వస్తుంటాయి. దీర్ఘకాలం పాటు ఎండలో ఉండడం వల్ల చెమట పొక్కులు మంట రావడం జరుగుతుంది. సేలంపై ఎర్రటి పొక్కులు మంట,దురద సమస్యలు ఉంటాయి.ఎండాకాలం వడదెబ్బ పిల్లల్లో చల్లబడే తత్వం తక్కువగా ఉండటం వల్ల కొన్ని నిమిషాలలోనే శరీరపు ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. ఇది ఒక్కోసారి తీవ్ర అస్వస్థతకు గురి అవుతారు కనుక ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఎండాకాలంలో పట్టణాలలో, గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటి సరఫరాలు చేయాల్సిన అవసరం ప్రభుత్వం పైన ఉంది.అప్పుడే ప్రజలు ,ప్రభుత్వం చేసే పనులను అభినందిస్తారు.ఇకనైనా ఇరిగేషన్ శాఖ వారు స్పందించి నీటిసమస్యను తీర్చాలని ప్రజల కోరుచున్నాను.

### ప్రభుత్వం వెంటనే తీసుకోవాల్సిన చర్యలు

రాష్ట్రవ్యాప్తంగా వేసవిలో ఎండ తీవ్రతకు నీటి సమస్య ఎక్కువ ఉన్నది కనుక ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.ప్రజలందరికీ నీటి ఎద్దడి లేకుండా నీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం ముందస్తుగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.మిషన్ భగీరథ నీరు సకాలంలో అందించకపోతే ప్రత్యామ్నాయంగా ట్యాంకర్లతో గ్రామాలలో సరఫరా చేయాలి గ్రామాల్లో ఉన్న బోర్లను రిపేరు చేసి వాడకలోకి తీసుకురావాలి. ప్రతి ఏటా వేసవిలో నీటి సమస్యతో ప్రజలు హతమతమవుతుంటే ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో మీరు అందించలేకపోతున్నారు.దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు

తీసుకోవాలని ప్రజలు కోరుచున్నాను.పట్టణాలకు గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు సరఫరా కొరకు తగు చర్యలు ప్రభుత్వం

తీసుకోవాలి.శాఖ అధికారులకు సంబంధిత శాఖలకు ప్రభుత్వము ఆదేశాలకి నీటి సరఫరా విషయంలో తగిన సూచనలు చేయాలి. గ్రామాల్లో,తండాలో నీటి సరఫరాతో ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటి సరదాగా చేయించాలి.ఎండ తీవ్రత పెరుగుతున్న కొద్దీ రోజురోజుకు మూగమ జలాలు తగ్గి

పోతున్నాయి.కనుక తాగనీటి విషయంలో ప్రభుత్వం

ప్రణాళికబద్ధంగా ఒక కార్యకరణ చేపట్టి ప్రజలకు ఎండాకాలంలో నీటి కష్టాలను తీర్చే బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. పట్టణాల్లో,గ్రామాల్లో అవసరమైతే చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల యొక్క దాహం తీర్చడానికి ప్రయత్నం చేయాలి.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే గోడపత్రిక విడుదల

-కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం.?

-పానుగంటి పర్వతాలు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు

ప్రజా గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో




రాజేంద్ర నగర్ నియోజకవర్గం లోని, శంషాబాద్ లో కార్మికుల సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని జర్నల్ ఎలక్షన్లలో ఓటు ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పార్లమెంట్ పర్వతాలు పిలుపునిచ్చారు..అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే గోడపత్రికలను సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి జిల్లా సమితి సభ్యుడు ఆర్ యాదగిరి ఏఐటీయూసీ జిల్లా ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి లతో కలిసి ఆయన శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మంగళవారం నాడు విడుదల చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను .కనీస వేతనాల చట్టాన్ని .సమ్మె చేసే హక్కును. సంఘం పెట్టుకునే హక్కును. కార్మిక సంఘాలు సాధించాయి పోరాడి సాధించిన చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి చట్టాలను కార్మిక కోడ్ లలోకి మార్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశాడని ఆయన మండిపడ్డారు మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం నరేంద్ర మోడీ నిర్వీర్యం చేసిన చట్టాలను నిలబెట్టుకోవడానికి వాటిని పొందడం కోసం సమరశీల కార్మిక పోరాటాల నిర్వహించాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారుఇండస్ట్రియల్ ఏరియాలో కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయడం లేదని వారందరికీ కనీస వేతనాలు చట్టాలను అమలు చేసి జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశాడుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ వనంపల్లి జైపాల్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవేందర్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు అన్యపు ప్రభు ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చెరువులు శిఖం భూములు

# ఆక్రమించిన వారిపై కేసులు నమోదు :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు ఏప్రిల్ 23: గ్రామాలలో ఉండే చెరువుల శిఖం భూములు ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ మంగపేట మండలం లోని అత్త – కోడలు చెరువుల శిఖం భూములను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెరువు శిఖం భూములను పూర్తిగా సర్వే నిర్వహించాలని ఎవరైనా భూములను ఆక్రమించినట్లు తెలిస్తే వెంటనే వారిపై కేసులు నమోదు చేయాలని స్థానిక తహసిల్దార్ని ఆదేశించారు. సర్వే నిర్వహించిన అనంతరం చెరువు భూములకు సరిహ ద్దులు నిర్ణయించాలని ఆక్రమణకు గురికాకుండా చుట్టూ ట్రెంచ్ కొట్టాలని సూచించారు.అనంతరం కలెక్టర్ కమలాపురం మంగపేట గ్రామాల మధ్య గోదావరి నిర్మాణం లో భూములు కోల్పోయే రైతులతో మంగపేట తాహసిల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ గత సంవత్సరం భారీ వర్షాలకు ముంపుకు గురై చాల మంది రైతులు నష్టపోయారని మరల పునవృత్త కాకుండా, మంగపేట పుష్కర ఘాట్ నుంచి మూడు కిలోమీటర్ల మేరకు కరకట్ట నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని, రైతులు కరకట్ట నిర్మాణ పనులకు తరితగతిన ప్రారంభమగుటకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మంగపేట ప్రత్యేక అధికారి తుల రవి, ఇరిగేషన్ డి ఈ, ఆర్ రవి కుమార్, తహసిల్దార్ వీరస్వామి, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ , డిప్యూటీ తాసిల్దార్ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన హాలియా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /

నాగార్జున సాగర్ నియోజక వర్గం/ హాలియా మున్సిపాలిటీ







నల్గొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ సంద్ర కొండల్ యొక్కఅన్న సంద్ర రమేష్ చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ గెలుపుతోనే భద్రాచలం అభివృద్ధి సాధ్యం

**వామపక్ష పార్టీలతో కలిసి ముందుకు సాగాలి**
**సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల**

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపుతోనే భద్రాచలం ప్రాంతం అభివృద్ధి సాధ్యపడుతుందని, ఆయనను ఈ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజలను కోరారు. మంగళవారం నాడు దుమ్ముగూడెం మండలంలోని గంగోలు వివిఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చింతిరాల రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఎంపీ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ మాజీ ఎమ్మెల్యే పోదాం వీరయ్య మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ తో పాటుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని, గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అదృష్టం మహానుభావుడు ఎన్టీఆర్ ద్వారా కలిగిందని ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ ప్రాంతాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి పదంలో నడిపించామని, ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేసే అవకాశాన్ని మరోసారి కల్పించాలని, దుమ్ముగూడెం మండలాన్ని సస్యశ్యామలం చేసే ప్రగల్లపల్లి లిఫ్ట్ ప్రాజెక్టును రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో బలరాం నాయక్ ద్వారా సాధించాలని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే భద్రాచలం నుంచి జగదల్పూర్ జాతీయ రహదారి భద్రాచలం నుంచి ఏటూరునాగారం మీదుగా మహారాష్ట్ర వరకు జాతీయ రహదారులు నిర్మించుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. శ్రీరామచంద్రుని దయవల్ల రాహుల్ గాంధీ ప్రధాని అయితే బలరాం నాయక్ కేంద్రమంత్రి అవుతారని అన్నారు. ఈ ప్రాంతంలో పామాయిల్ సాగుకు సహాయ సహకారాలు అందించి, డివిజన్లో పామాయిల్ ఫ్యాక్టరీని నిర్మించేందుకు కృషి చేస్తామని తద్వారా దేశంలోనే పామాయిల్ సాగులో తెలంగాణ రాష్ట్రం అగ్ర గ్రామ్ అగ్రగామిగ నిలపాలని అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మూడు నెలల్లోనే ఇచ్చిన మాట ప్రకారం భద్రాద్రి నూతన బ్రిడ్జిని ప్రారంభించామని, అదేవిధంగా ఆగస్టు 15 కల్లా రైతు రుణమాఫీ ఖచ్చితంగా చేస్తామని, రైతులకు ఇన్సూరెన్స్ లు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను కచ్చితంగా ఆదుకుంటామని, పాత అప్పులు తీర్చుకుంటూ కొత్తగా ఆదాయాన్ని సృష్టించుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడిపిస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న కచ్చితంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం



ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం కాదని ఈ సందర్భంగా అన్నారు. ఎవరి బాగు కోసమైతే నక్సలైట్లు అడవుల్లో ఉంటున్నారో, వారి అభివృద్ధి కోసమే అందరం ఏకమై వస్తున్నామని, అన్ని పార్టీలు ఏకమై బలరాం నాయక్ ను గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా వామపక్ష, తెలుగుదేశం పార్టీల నాయకులను ను సమన్వయం చేసుకుంటూ, వర్గ విభేదాలు లేకుండా కలిసి పనిచేసి బలరాం నాయక్ గెలుపుకు కృషి చేయాలని నాయకులను ఆదేశించారు.

**ఎడ్యుకేషనల్ గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా**
**ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్**

పదేళ్ల క్రితం కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, నేను చేసిన అభివృద్ధి తప్ప, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంపీగా గెలిచిన మాలోత్ కవిత ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని, ఈ ప్రాంతాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేయొచ్చని అది కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమని ఆ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో ఏదో ఒకచోట మెడికల్ కాలేజీ, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసి ఈ ప్రాంత విద్యారంగా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నల్లపు దుర్గాప్రసాద్, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు వీరమాచినేని వినిల్, పూజారి సూరి, మాజీ మండల అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పిలక వెంకటరమణ రెడ్డి, దర్శి సాంబశివరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ర్యాలీ



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో పాటిమీది ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం రోజున హనుమాన్ జయంతి పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున ర్యాలిని నిర్వహించడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ ఈ హనుమాన్ జయంతిని చైత్ర శుద్ధ పౌర్ణమి రోజున ప్రజలంతా జరుపుకోవడం జరుగుతుంది. మంగళవారం రోజున హనుమాన్ భక్తులు రోజంతా ఉపవాసం ఉండి హనుమాన్ చాలీసాపఠనం రామనామ జపం ఇచేస్తారని హనుమంతుని జన్మ వృత్తాంతం శివమహాపురాణం రామాయణం మొదలైన గ్రంథాలలో అనేకానేక గాథలతో వివరించబడి ఉందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తులశ్రీశైలం, దేవాలయ ఛైర్మన్ సందగళ్ళనాగరాజు, ఉడుగురమేశ్, కోశాధికారి బొడిగెబాలకృష్ణ, బొబ్బిల్ల రాజేందర్, కౌన్సిలర్ సందగళ్ల విజయసతీష్, తాధూరుపరమేష్, మొగుదాలరమేశ్, పిల్లలమర్రి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటిబుచ్చిరెడ్డి, ఉడుగు మల్లేశ్ తో పాటు రాజకీయ ప్రముఖులు, పలు రంగాల ప్రముఖులు, యువజన సంఘాల వారు మరియు స్తానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కుల సంఘాలు మోడీ కి మద్దతు ఇవ్వాలి



**ప్రజా గొంతుక ప్రతినిధి/హన్మకొండ:**

వరంగల్ పార్లమెంట్ పరిధిలోని వరంగల్ వెస్ట్ అసెంబ్లీ పరిధిలో బీజేపీ ఓబిసి మోర్చా హనుమకొండ అధ్యక్షుడు పూర్ణాచారి ఆధ్వర్యంలో సామాజిక సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని కుల సంఘాలు తమ మద్దతు మోడీ కి అందించాలని, తద్వార అన్ని కుల సంఘాలు బలోపేతం అవుతాయని, అన్ని వర్గాల ప్రజలకు మోడీ ప్రభుత్వం అండగా ఉంటుందని, మోడీ మూడోసారి ప్రధానిగా అయ్యేందుకు ప్రతీ ఒక్కరూ బీజేపీ కమలం పువ్వు గుర్తుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరిపల్లి సతీష్, బీజేపీ జనగాం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాల్నె శ్రీనివాస్, పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, ఓబిసి మోర్చా మీడియా ఇన్చార్జ్ వినయ్ కృష్ణమాచారి వివిధ కుల సంఘాల నాయకులు బిజెపి, ఓబీసీ మోర్చా రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారు... జర కనికరించండి

**ప్రజా గొంతుక ఏప్రిల్ 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్**




ములకలపల్లి మండలంలో ముకమామిడి పంచాయితీ మొగరాలగుప్ప గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొండ్రం ప్రసాద్. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆర్థిక సాయం చేస్తారని వేడుకుంటున్న కుటుంబ సభ్యులు. హాస్పటల్ కి తీసుకువెళ్లే డబ్బులు లేక ఇంటికి తీసుకొనివచ్చి ఇంట్లోనే వైద్యం అందిస్తున్న కుటుంబ సభ్యులు. అసెంబ్లీ ఎన్నికల్లో జారే ఆదినారాయణ గెలుపు కోసం కష్టపడి పనిచేశారు అని ఈ రోజు అనారోగ్య సమస్య తో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక ఇంట్లోనే వున్నారని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పందించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తను ఆదుకోవాలని అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కుంజ వెంకట్ వేడుకుంటున్నారు.

## బూర నర్సయ్యగౌడ్ నామినేషన్ సందర్బంగా రోడ్ షో

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



భువనగిరి పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి చౌటుప్పల్ మండలం డి.నాగవరం గ్రామం నుండి బీజేపీ మండల నాయకులు మాజీసర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్, పులిగిల్ల శ్రీనివాస్, పాకరఘు, పందులవెంకటేశం, పందులభరత్ పులిగిల్లలక్ష్మణ్ చారి, గుడేటిమల్లేశ్, కోయిగూరలింగ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ నామినేషన్




**ప్రజా గొంతుక ప్రతినిధి..ఏప్రిల్ 23 యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి పార్లమెంటు భారతీయ జనతా పార్టీ. అభ్యర్థి. బూర నర్సయ్య మంగళవారం నామినేషన్ ఈ కార్యక్రమం. ర్యాలీలో పాల్గొన్న స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ రాచకొండ కృష్ణ మరియు మందుల నాగరాజ్, బుడిగే ఆనంద్ తదితరులు. పాల్గొనడం జరిగింది

# ఇంటింటి ప్రచారం లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ 15 , 16 డివిజన్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు సుజాత, కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం లో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ ఇస్తామన్నా ఆరు గ్యారంటీలలో ఏ గ్యారెంటీ అమలు చేయలేదని కెసిఆర్ ఉన్నప్పుడే అన్ని పథకాలు ప్రతి ఇంటి గడపకి అందాయని తెలియజేసారు.

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మన స్థానిక అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని కాలనీవాసులు తెలియచేసారు.

అనంతరం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ టీవీ నైన్ ఎక్స్క్లూజివ్ ఇంటర్వ్యూను వీక్షించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్, స్టాలిన్ రెడ్డి, కాదరయ్య, ప్రవీణ్, నాయకులు సాంబశివరెడ్డి, దశరథ్, స్వామి, నిరుడు యాదగిరి, గొపల్ కృష్ణ ముదిరాజ్ ,దూసకాంతి వెంకటేష్, విద్య



సాగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సంధ్య రాణి, ఎన్ఎంసి యువజన విభాగ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, యువకులు మల్లేష్, ప్రవీణ్, వంశీ, చరణ్, ఉమా శంకర్, సన్నీ,వినోద్ కుమార్, స్థానికులు ప్రతిభ, రామ, రాజేశ్వరి, సోను, మహిమ, మెహబూబ్ , అరుణ, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీమెజారిటీతో గెలిపించుకుందాం

**-బిఆర్ఎస్ సినియర్ నాయకుడు గడిపి విజయ్**

**ప్రజా గొంతుక న్యూస్: శాయంపేట /23/05/24**

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో త్వరలో జరగబోయే వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్తి దే ఘనవిజయమని గడిపే విజయ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిందని అన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిందని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి అనేక పథకాలను అమలు చేసిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం లో రైతులు చాలా సంతోషంగా పంటలు పండించారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించిందని అన్నారు. చనిపోయిన రైతులకు రైతు బీమా పేరుతో 5 లక్షలు చెల్లించిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కుంటలు, చెరువులుఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు నీళ్లు లేక ఎడారిలా మారుతున్నాయని అన్నారు. రైతులు సుఖంగా ఉండాలంటే, పంటలు పండాలంటే బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన గెలిపిస్తే తెలంగాణ తల్లి రుణం తీర్చుకున్నట్లు అవుతుందని అన్నారు. ఆయన వ్యక్తిత్వం కలిగిన మంచి మనిషి అని అన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి అని



అన్నారు. తెలంగాణ సమాజం బిఆర్ఎస్ వైపు ఉందని మరోసారి గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నవాళ్లు అన్ని రకాలుగా అనుభవించి వారి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారుతున్నారని అన్నారు. అలాంటి స్వార్థపరులు పార్టీ మారిన బిఆర్ఎస్ పార్టీకి డోకా లేదని అన్నారు. సమావేశంలో నాయకులు పాపయ్య, మోహన్, సంతోష్, రాజేందర్ పాల్గొన్నారు.

## యువజన విద్యార్థి సోషల్ మీడియా వారియర్స్ తో కొప్పుల ఈశ్వర్ బాల్క సుమన్ సమావేశం




**ప్రజా గొంతుక న్యూస్.**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో మంగళవారం బాల్క సుమన్ నివాసంలో నియోజకవర్గస్థాయి యువజన, విద్యార్థి సోషల్ మీడియా. వారియర్స్సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చెన్నూరు మాజీ శాసనసభ్యులు, బాల్క సుమన్ బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య పాల్గొని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సోషల్ మీడియా వారియర్స్ కి ఎన్నికల్లో వారు చేయవలసిన బాధ్యతల్ని ఓటర్లకి రానున్న ఎన్నికల్లో కారు గుర్తునీ ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత కష్టపడి పనిచేయాలని వారికి సూచించారు ఈ సమావేశంలో సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తి కే వన్నే తెచ్చిన అంబటి స్వామి

ప్రదానోపాద్యాయులు అంబటి స్వామి పదవిరమణోత్సవ

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

ఉపాద్యాయ వృత్తికే వన్నె తెచ్చిన అంబటి స్వామి ..

ఎంఈఓ శ్రీనివాస్ గౌడు

ప్రభుత్వ పాఠశాలలు దినదినానికి పతనమవుతున్నాయని డీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏసేపు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం వనపర్తి మండలం కిష్టగిరి గ్రామ ఎంపీ యూపీఎస్ పాఠశాల ప్రదానోపాద్యాయులు అంబటి స్వామి పదవిరమణోత్సవ సభలో ఆయన మాట్లాడారు. రాను రాను ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక సదుపాయాలు కనుమరగవున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలకు మెరుగైన వసతులు లేక పోతే ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులు పోటీ పరీక్షల ను ఎదుర్కోవడం కష్టమన్నారు. ఇంకా కొంత కాలం ఇదే పరిస్థితి కొనసాగుతే ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్య వ్యవస్థ పై అవగాహన ఉన్న మనలాంటి వారు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునెందుకు కృషి చేయాలన్నారు. విశ్రాంతి పొందుతున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన వసతులు కల్పించేందుకు పోరాటం చేయాలన్నారు. ఉపాధ్యాయ డే కాదు. ఉద్యమ కారుడు

పదవిరమణ పొందుతున్న అంబటి స్వామి ఉపాద్యాయుడే కాదని, ఉద్యమ కారుడని టీజేఎస్ నాయకులు వేణుగోపాల్ అన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమం లో స్వామి కీలక భూమిక పోషించారన్నారు. టీజేఎస్ ఇచ్చిన ప్రతి పిలుపుకు తెలంగాణ సాధన కోసం పని చేశారని ఆయన చెప్పారు. ఒక ఉపాధ్యాయులుగా విద్యనందిస్తూ, మరో వైపు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న మహత్తర తెలంగాణ ఉద్యమం ముందుండి పని చేశారని ఆయన గుర్తు చేశారు. ఎవరికై పదవిరమణ తప్పదన్నారు. ఉద్యోగం నుంచి రిటైర్డ్ అయిన తర్వాత చాల మంది ఇంటికే పరిమితమవుతున్నారని ఆయన చెప్పారు. కానీ, అన్ని సమస్య లపై అవగాహన ఉన్న వారు సామాజిక ఉద్యమాల్లో ముందుండలన్నారు

ఉపాధ్యాయ వృత్తి కే వన్నే తెచ్చిన అంబటి స్వామి

పవిత్రమైన ఉపాద్యాయ వృత్తికే అంబటి స్వామి వన్నే తెచ్చాడని వనపర్తి మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడు అన్నారు. తాను తన వృత్తి పట్ల నిబద్ధత తో ఉండే వారని



చెప్పారు. ఉపాద్యాయ వృత్తి లో 41సంవత్సరాలు పని చేశారని ఆయన చెప్పారు. సుదీర్ఘ ఉపాద్యాయలు కొనసాగి తోటి ఉపాద్యాయలు,విద్యార్థుల మన్నలను పొందారని ఆయన చెప్పారు. అంతే కాకుండా ఉమ్మడి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయడు గా అవార్డు పొందారని ఆయన గుర్తు చేశారు. ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు.

అంబటి స్వామి కి ఘన సన్మానం వనపర్తి మండలం కిష్టగిరి ఎంపీ యూపీఎస్ ప్రదానోపాద్యాయులు అంబటి స్వామి ని శాలువాలు కప్పి పూల మాలలు తో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రదానోపాద్యాయురాలు శైలజ, గణేష్, శ్రీనివాసులు, వనపర్తి సాహితీ వేదిక అధ్యక్షులు శంకర్ గౌడ్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి,బండారు శ్రీనివాసులు తో పాటు పలువురు ఉపాధ్యాయులు అంబటి స్వామి ఆయన సతీమణి నాగలక్ష్మి లను ఘనంగా సన్మానించారు. స్వామి ఉపాద్యాయ విరమణ ణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

## కందిరీగ తాండ లో బోరు వేయించిన ఎర్ర సాయి ప్రసాద్ యాదవ్



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి మండల కేంద్రంలోని కందిరీగ తాండ గ్రామపంచాయతీ పరిధిలో కందిరీగ తాండ లో శ్రీశ్రీశ్రీ కేతావత్ కాళు నాయక్ మహారాజ్ దివ్య సన్నది నందు ప్రతి సంవత్సరం జాతర లెక్క పండుగను జరుపుకుంటాము ఇక్కడ నీళ్లు చాలా ఇబ్బందిగా ఉండటం వల్ల వనపర్తి ఎర్య సాయి ప్రసాద్ యాదవ్ రిని బోరు వేయలని కోరడం జరిగింది సాయి ప్రసాద్ యాదవ్ ఏమాత్రం ఆలోచించకుండా ఈ దివ్య సన్నిధికి బోరు వేయించడం జరిగింది. ఈ దేవుని యొక్క ఆశీస్సులు సాయి అన్నకి ఎల్లప్పుడూ ఉండాలని కందిరీగ తాండ గ్రామ ప్రజల తరపున కోరడమైనది అన్న కు సహకారంతో నీళ్లు పుష్కలంగా పడటం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాజు సునీల్ నాయక్ మన్యం నాయక్ రాందాస్ నాయక్ శంకర్ నాయక్ దేవసింగ్ నాయక్ రాజు నాయక్ గణేష్ శ్రీకృష్ణ గణేష్ లక్ష్మణ్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని నుండి అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 23 వివరాల్లోకి వెళ్తే అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు సివిల్ సప్లయర్ మంథని గద్దలపల్లి గ్రామంలో ఒక వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం 10 క్వింటాళ్లు ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు. అతని వివరాలు తెలుసుకోగా కాసు రంజిత్ %తీ/శీ% బిట్టుపల్లి గ్రామం అని, గత కొంతకాలంగా ప్రజల వద్ద తక్కువ రేటుకు బియ్యాన్ని కొని ఎక్కువ రేటుకు



అమ్ముకొని లాభం పొందుతున్నానని తెలిపినాడు. సివిల్ సప్లై అధికారి పోలీస్ స్టేషన్ కి వాహనంతో సహా వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది.

## మంచిర్యాలలో.హనుమాన్ శోభాయాత్ర భారీగా పాల్గొన్న మహిళలు



ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల పట్టణంలో మంగళవారం.హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలో ఐ బి చౌరస్తా నుంచి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ విజయ యాత్ర చేసినారు ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు యాత్రలో పాల్గొన్న భక్తులకి శుభాకాంక్షలు తెలియజేసినారు. పట్టణంలో ప్రధాన వీధుల్లో ఈ ర్యాలీ నిర్వహించినారు ఈ ర్యాలీకి మహిళలు హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసులతో మార్మోగింది

## నాగర్ కర్నూల్ జన జాతర సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన జాతర సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులువనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జనజాతర సభకు ఎమ్మెల్యే కార్యాలయం నుండి 50 కార్లు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరడం జరిగింది

ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్ మాజీ కౌన్సిలర్ అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



## వాహనాల విస్తృత తనిఖీలలో 5 లక్షల 25,000/- రూపాయలు మరియు 54 లీటర్ల మద్యం స్వాధీనం



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్లో వాహనాలు పరిస్థితిలు నిర్వహించగా కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 4,50,000/-,

పెద్దమందడి పోలీస్ స్టేషన్, మోజర్ల ఎన్ హెచ్ 44 దగ్గర వాహనాల 75,000/- ,

రూపాయలు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేయడం జరిగినది. ఈరోజు వనపర్తి జిల్లాలలో మొత్తం , 5,25,000లి /- రూపాయలు మరియు 54 లీటర్ల మద్యం పట్టుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ. 50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపాడు. లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛ మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశా

## ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యనాథ్

### -కథనానికి స్పందించిన దాత



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల , కేంద్రానికి చెందిన షేక్ ఫాజిల్ పెద్ద కూతురు కు కడుపులో , గడ్డ (కంతి)ఏర్పడడంతో ఆపరేషన్ చేసిన మళ్లీ గడ్డ (కంతి) రావడంతో ఆర్థిక పరిస్థితి లేక దాతల కోసం ఎదురుచూస్తున్న సమయంలో మనసాక్షి గొంతు కథనం వారి గురించి, వెబ్ న్యూస్ ద్వారా ప్రచురించడంతో స్పందించిన దాత జంగిటి విద్యనాథ్ పదివేల రూపాయలు వెంటనే వారి ఫోన్ పే ద్వారా అకౌంట్ లోకి చెల్లించడం జరిగింది.

అడగకుండానే సహాయం అందించినజంగిటి విద్యనాథ్ కు ఆ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పలువురు మనసున్న మారాజు జంగిటి విద్యనాథ్ అని కొనియాడారు.



## కూలీలు ఉపాధిహామీ పని దినాలను అధిక సంఖ్యలో వినియోగించుకోవాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ/ఘన్పూర్ స్టేషన్:

కూలీలు ఉపాధిహామీ పని దినాలను అధిక సంఖ్యలో వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కోరారు. మంగళవారం స్టేషన్ ఘన్పూర్ మండలం లోని తాటికొండ మేడికొండ గ్రామపంచాయతీలలో పర్యటించి జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల నిర్వహణను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్పతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అధిక సంఖ్యలో ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలని కోరారు. వేసవిలో మండుటెండలను దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని,అదేవిధంగా నీడను కల్పిస్తూ త్రాగునీరు వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అదే మండలంలోని ఇందిరానగర్ చాగల్లులో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జెడ్పి సీఈవో అనిల్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జెడ్పి సీఈవో అనిల్ కుమార్,డిఆర్డిఓ మొగులప్ప,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇండియా పుతిన్‌గా

# నరేంద్ర మోదీ



**ఇది అత్యంత ఆందోళనకరం**

- నిరంకుశత్వాన్ని ప్రజలు అడ్డుకోవాలి
- విమర్శించడమే మోదీ పనిగా పెట్టుకున్నారు
- నవనీత్ కౌర్‌కు సపోర్ట్ చేయడం తప్పే
- క్షమాపణ చెపుతున్నా నన్న శరద్ పవార్

ఇండియాలో మరో పుతిన్ తయారవుతున్నాడని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే పుతిన్‌ను మోదీ అనుకరిస్తున్నారని అన్నారు. గత ప్రధానులు నవ భారత్‌ను తయారు చేయడానికి కృషి చేశారని.. మోదీ మాత్రం గత పదేళ్లలో ఆయన ప్రభుత్వం దేశానికి ఏం చేసిందో చెప్పకుండా, విపక్ష నేతలపై నిందలు వేయడం, విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. మహారాష్ట్రలోని అమరావతి నుంచి పోటీ చేస్తున్న మహా కూటమి నేత వికాస్ (కాంగ్రెస్) తరపున నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

### దేశంలో నిరంకుశత్వం రాకుండా అడ్డుకోవాలి..

రాజ్యాంగాన్ని మారుస్తామని కొందరు బీజేపీ నేతలు బహిరంగంగానే చెపుతున్నారని శరద్ పవార్ మండిపడ్డారు. దేశంలో నిరంకుశత్వం రాకుండా ప్రజలు అడ్డుకోవాలని, ఓటు ద్వారా వారికి గుణపాఠం చెప్పాలని అన్నారు. పుతిన్‌ను అనుకరిస్తూ అందరిలో భయాందోళనలను సృష్టించేందుకు మోదీ యత్నిస్తున్నారని అన్నారు. దేశంలో తయారవుతున్న పుతిన్ (మోదీ)ని చూసి ఆందోళనకు గురవుతున్నానని అన్నారు.

### అమరావతి ప్రజలను క్షమాపణ కోరుతున్నా..

అమరావతి ప్రజలకు క్షమాపణ చెప్పేందుకే తాను ఇక్కడకు వచ్చానని శరద్ పవార్ అన్నారు. 2019 ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి, గెపుపొందిన నవనీత్ కౌర్ (సినీ నటి)కు తాను మద్దతుగా నిలిచానని... ఆ తప్పును సరిదిద్దుకోవడానికి ఇప్పుడు ఇక్కడకు వచ్చానని చెప్పారు. మరోవైపు నవనీత్ కౌర్ ఇటీవలే బీజేపీలో చేరారు. అమరావతి నుంచి బీజేపీ తరపున పోటీ చేస్తున్నారు.

## మే 24న పాలిసెట్

తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంట్రెన్స్ టెస్టును 'పాలిసెట్ 2024'ని మే 24న నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల కారణంగా మే 17 నిర్వహించాల్సిన పరీక్షను మే 24కు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. 202425 విద్యాసంవత్సరానికి ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు పాలిసెట్ నిర్వహించనున్నారు. పదో తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు, ప్రస్తుతం ఎస్ఎస్సీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పాలిసెట్ రాత పరీక్షకు అప్లై చేసుకోవచ్చు. లేట్ ఫీజు లేకుండా ఏప్రిల్ 28 వరకు ఆన్లైన్ లో అప్లై చేసుకోవచ్చని తెలిపారు. రూ. 300 ఆలస్య రుసుముతో మే 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 24న పరీక్ష నిర్వహించి, 10 రోజుల తర్వాత ఫలితాలు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు 'పాలిసెట్' నిర్వహిస్తారు సైట్: https://polycet.sbtet.telangana.gov.in

# రోవర్ చాలెంజ్ మనోళ్లు బెస్ట్



**భారత విద్యార్థులకు నాసా అవార్డులు**

- హ్యూమన్ ఎక్స్ ప్లోరేషన్ రోవర్ చాలెంజ్
- సత్తా చాటిన ఇండియన్ స్టూడెంట్స్
- ఢిల్లీ, ముంబై స్కూల్, కాలేజీ విద్యార్థుల ఘనత
- రెండు విభాగాల్లో నాసా అవార్డుల అందజేత
- సొంతంగా తయారు చేసిన రోవర్లు
- చంద్రుడు, అంగారక గ్రహ నేలను పోలిన ప్రదేశంలో చాకచక్యంగా నడపడమే ఈ పోటీ ఉద్దేశం

అమెరికాకు చెందిన అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' నిర్వహించిన హ్యూమన్ ఎక్స్ ప్లోరేషన్ రోవర్ చాలెంజ్‌లో రెండు భారత విద్యార్థి బృందాలు సత్తా చాటాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతానికి చెందిన కెఐఈటీ గ్రూప్ విద్యాసంస్థ స్టూడెంట్స్ క్రాష్ అండ్ బర్న్ విభాగంలో అవార్డు సాధించారు. అలాగే ముంబయికి చెందిన ద కనాకియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు రూకీ ఆఫ్ ద ఇయర్ అవార్డును గెలుచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా 600 మందికిపైగా విద్యార్థులతో కూడిన 72 టీమ్స్ ఈ వార్షిక పోటీలో పాల్గొన్నాయి. అలబామా రాష్ట్రంలోని హంట్స్ విల్లేలో ఉన్న అమెరికా అంతరిక్ష రాకెట్ కేంద్రంలో ఏప్రిల్ 19, 20 తేదీల్లో ఈ పోటీలు జరిగాయి.

### పోటీలో 13 దేశాల విద్యార్థులు

అమెరికాలోని 24 రాష్ట్రాలతోపాటు డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా, ప్యూర్టోరికో, భారత్ సహా మరో 13 దేశాల నుంచి 42 కాలేజీలు, యూనివర్సిటీలు, 30 హైస్కూళ్ల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొని వారి టాలెంట్ ప్రదర్శించారు. తాము తయారు చేసిన రోవర్లను చంద్రుడు, అంగారక గ్రహంపై ఎగుడుదిగుళ్లతో ఉండే నేలను పోలిన అర కిలోమీటర్ ప్రదేశంలో స్వయంగా నడిపి పరీక్షించారు. మిషన్ పూర్తి చేసేందుకు ఉద్దేశించిన సవాళ్లను అధిగమించేలా పనిచేశారు. రోవర్ల భద్రతా ప్రమాణాలు, డిజైన్లను నాసా ఇంజనీర్లతో కలసి సమీక్షించారు. ఈ పోటీలో అమెరికాలోని డాలస్‌కు చెందిన పారిష్ ఎపిస్కోపల్ స్కూల్ హైస్కూల్ విభాగంలో తొలి బహుమతి సాధించింది. అలాగే కాలేజీ, యూనివర్సిటీ విభాగంలో హంట్స్ విల్లేకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ అలబామా ఫస్ట్ ప్రైజ్ గెలుచుకుంది.

### భావి శాస్త్రవేత్తలను గుర్తించేందుకే..

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లుగా ఎదిగేందుకు ఈ రోవర్ల డిజైన్ చాలెంజ్ దోహదపడుతుంది. కొత్త ఆలోచనలతో రోవర్ల డిజైన్ ప్రక్రియలో వారు నిమగ్నమయ్యేలా ప్రోత్సహిస్తుంది అని నాసాకు చెందిన వెమిత్రా అలెగ్జాండర్ చెప్పారు. భవిష్యత్తులో అంతరిక్ష ప్రయోగాలకు ప్రణాళికలు రచించడంలో బాధ్యత తీసుకోబోయే నేటి విద్యార్థులకు ఈ పోటీ ఎంతో విలువైన అనుభవాన్ని అందిస్తుందన్నారు.

# నేవీ విన్యాసాల్లో అపశ్రుతి

**గాలిలో ఢీకొట్టుకున్న రెండు హెలికాప్టర్లు**

- 10 మంది నేవీ సిబ్బంది మృతి
- మలేషియాలో ఘటన..
- నేవీ దినోత్సవం సందర్భంగా విన్యాసాల్లో ప్రమాదం

మలేసియాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆ దేశ నావికాదళానికి చెందిన రెండు హెలికాప్టర్లు గగనతలంలో ఢీకొట్టుకున్నాయి. ఈ ఘటనలో 10 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. విన్యాసాలు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మలేసియాలో రాయల్ మలేసియన్ నేవీ దినోత్సవం జరగనుంది. ఇందుకోసం పెరక్‌లోని లుమత్ ప్రాంతంలో మంగళవారం రిహార్సల్స్ నిర్వహించారు. ఈ క్రమంలో ఉదయం శిక్షణ విన్యాసాల నిమిత్తం పడంగ్ సితియావాన్ నుంచి గాల్లోకి ఎగిరిన రెండు హెలికాప్టర్లు కొద్ది క్షణాలకే ప్రమాదవశాత్తూ ఢీకొని కుప్పకూలాయి. వీటిల్లో ఒకటి విన్యాసాలు జరుగుతున్న ప్రాంతానికి పక్కనే ఉన్న స్థానిక స్టేడియంలో కూలిపోగా.. మరొకటి స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయింది. ఈ ప్రమాదంలో రెండు హెలికాప్టర్లలో ఉన్న 10 మంది సిబ్బంది చనిపోయారు. వీరిలో ఇద్దరు లెఫ్టినెంట్ కమాండర్లు ఉన్నారు.



# అర్ధరాత్రి గాలి భీభత్సం

- కుప్పకూలిన బ్రిడ్జి గ్యాడర్లు
- తప్పిన పెను ప్రమాదం
- నాణ్యత లోపం వల్లేనని అనుమానాలు..!?



**ఆంధ్రప్రభ, ముత్తారం :**

అర్ధరాత్రి వీచిన గాలి భీభత్సానికి నిర్మాణంలో వంతెన గ్యాడర్లు కుప్పకూలాయి. రాత్రిపూట ఈ సంఘటన చోటు చేసుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. అధికారుల చేతివాటం.. నాణ్యత లోపం వల్లే ఈ పరిస్థితి నెలకొందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను కలుపుతూ ముత్తారం మండలం ఓడేడ్ మానేరుపై వంతెన నిర్మాణం జరుగుతోంది. వంతెన నిర్మాణ పనులను 2016 ఆగస్టులో ప్రారంభించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 47 కోట్లను మంజూరు చేయగా, ఆ తర్వాత అంచనాను మరో రూ. 3కోట్లు పెంచి మొత్తం రూ. 50 కోట్లతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఎనిమిదేళ్లుగా పనులు నత్తనడకన.. నాణ్యత లోపంతో సాగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి బలంగా వీచిన ఈదురు గాలులకు వంతెనపై అమర్చిన గ్యాడర్లు ఒక్కసారిగా కుప్పకూలిపోయాయి. ఈ సమయంలోనే వివాహం కోసం వెళ్లి తిరిగి వస్తున్న పెళ్లి బస్సు తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల చేతివాటం వెరసి బ్రిడ్జిపై గ్యాడర్లు కుప్పకూలినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యత లోపం వల్లే ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు రెండు జిల్లాల సరిహద్దు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# అమెరికా గ్రీన్ సిగ్నల్

**66 వేల మంది ఇండియన్స్‌కు పౌరసత్వం**

- గతం కంటే పెరిగిన సిటిజెన్ షిప్
- మెక్సికన్ల తర్వాత ఇండియన్స్ కే తర్వాత స్థానం
- అమెరికాలో 4.6 కోట్ల మంది భారతీయులు
- వారిలో ఇప్పటి వరకు 2.45 కోట్ల మందికి అమెరికా పౌరసత్వం



భారతీయులకు పౌరసత్వం కల్పిస్తూ అమెరికా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 65,960 మంది భారతీయులకు అమెరికా పౌరసత్వం ఇస్తున్నట్టు వెల్లడించింది. అమెరికా పౌరసత్వాన్ని పొందడంలో మెక్సికన్ల తర్వాత భారతీయులు రెండో స్థానంలో నిలిచారు. గతం కంటే ఎక్కువ మంది భారతీయులు అధికారికంగా అమెరికా పౌరసత్వాన్ని పొందినట్టు ఇండిపెండెంట్ కాంగ్రెషనల్ రిసెర్చ్ సర్వీస్ (సీఆర్ఎస్) ప్రకటించింది. 2022 నాటికి అమెరికాలో 4.6 కోట్ల మంది విదేశీయులు నివసిస్తున్నారు. ఈ సంఖ్య అమెరికాలోని మొత్తం 33.3 కోట్ల జనాభాలో దాదాపు 14 శాతానికి సమానం. వీరిలో 2.45 కోట్ల మంది (53% మంది) అధికారికంగా అమెరికా పౌరులుగా శాశ్వత పౌరసత్వం పొందారు..